అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
సోమవారం 06 మార్చి 2023

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూర్ఎం

మండలంలోని మొరిపిరాల గ్రామంలోని మారెమ్మ తల్లి వార్షిక బ్రహ్మోత్సవాల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధి కోసం ఆర్థిక సాయం ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తొండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి సర్పంచ్ జన్నాయికోడె నగేష్ కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి పార్టీ మండల ఓబీసీసీ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ నాయకులు హనుమంతు, సిద్దులు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-గుండాల

మండలంలోని సీతారాంపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-1999 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా సమ్మేళనంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలుసుకుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ,ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు.అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ మలిపెద్ది మాధవి మాధవరెడ్డి,హెచ్ఎం లింగస్వామి ఉపాధ్యాయులు గార్లపాటి సోమిరెడ్డి,వెంకటాచలం,విష్ణువర్ధన్ రెడ్డి,సోమయ్య,మధుకర్ మరియు పూర్వ విద్యార్థులు ఉపేందర్,భాస్కర్, పరుషరాములు తదితరులు పాల్గొన్నారు.

మోడీ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం

- ఏప్రిల్ 5న చలో ఢిల్లీకి రైతులు కార్మికులు వేలాదిగా తరలిరావాలి
- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలపై ప్రతిఘటనే ఏప్రిల్ 5న నిర్వహించే చలో ఢిల్లీ అని రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.

సీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో చలో ఢిల్లీని జయప్రధాని కాంక్షిస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో ఐక్య జిల్లా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జూలకంటి హాజరై మాట్లాడారు. మోడీ ప్రభుత్వం 2వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందర ధరలు తగ్గిస్తానని యాటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబం అకౌంట్లో 15 లక్షలు వేస్తామని వాగ్దానాలు చేసిన మోడీ ప్రభుత్వం వాగ్దానాలకు భిన్నంగా కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని, ఈ విధానాలను ప్రతిఘటించడానికి ఏప్రిల్ 5న మూడు సంఘాల ఆధ్వర్యంలో చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామన్నారు.

దేశ స్వాతంత్రానికి ముందు ఆ తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్ని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చారని, దీనితో కార్మిక వర్గ హక్కులను కాలరాయపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల రెక్కల కష్టంతో నిర్మితమైన ప్రభుత్వ రంగ సంస్థల్ని కారుచౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగం సంక్షోభం నుండి గట్టెక్కాలంటే స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని దేశంలో రైతు సంఘాలు గగ్గోలు పెడుతుంటే మూడు రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి 750 మంది రైతుల ప్రాణాలను బలి తీసుకున్నారని విమర్శించారు. ఆదాయం రెట్టింపు చేస్తానన్న హామీ ఏమైందో చెప్పాలని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మికుల పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తూ నిర్వీర్యం చేస్తుందని దుయ్యబట్టారు.

ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 45 లక్షల 3వేల 97 కోట్ల బడ్జెట్ లో సంక్షేమ రంగాన్ని విస్మరించి కార్పొరేట్లకు ఊడిగం చేసేదిగా ఈ బడ్జెట్ ఉందని విమర్శించారు. పీడీఎస్‌కు 90 వేల కోట్లు రైతుల ఎరువుల సబ్సిడీకి 50 వేల కోట్లు, ఉపాధి హామీకి సగానికి సగం బడ్జెట్ తగ్గించారనీ విద్యవైద్య రంగాలకు కూడా నామ మాత్రం కేటాయింపులు చేశారని, ఇది ఏ రకమైన సంక్షేమమో మోడీ చెప్పాలని ప్రశ్నించారు. కాకులను కొట్టి గద్దలకేసిన చందంగా దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టే విధానాలపై మతోన్మాద రాజకీయాలపై ప్రజలు సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ చలో ఢిల్లీ ప్రచార క్యాంపెయిన్ గ్రామస్థాయి వరకు తీసుకుపోవాలని అందుకోసం జనరల్ బాడీలు సభలు సమావేశాలు జీపు జాతాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు సీఐటీయూ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షులు సిహెచ్.లక్ష్మీనారాయణ, వీ. వెంకటేశ్వర్లు, బొజ్జ చిన వెంకులు అధ్యక్షత వహించగా. మూడు సంఘాల జిల్లా కార్యదర్శులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, కున్‌రెడ్డి నాగిరెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మహిళా రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దబ్బికారి మల్లేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం, సీఐటీయూ నాయకులు అవుత సైదులు, మల్లు గౌతమ్ రెడ్డి, ఏర్పుల యాదయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు కత్తి శ్రీనివాస్‌రెడ్డి, మంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పీ. సైదులు గండమల్ల రాములు ఉడుగుండ్ల రాములు, చింతపల్లి లూర్దు మారయ్య, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐపై తప్పుడు ఆరోపణను ఖండిస్తున్నాం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సిపిఐ నాయకుల పై బిఆర్ ఎస్ నాయకుల తప్పుడు ఆరోపణల ను ఖండిస్తున్నట్టు ఆ పార్టీ జిల్లా నాయకులు తెలిపారు.ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం నిర్వహించారు.సమావేశంలో పట్టణంలోని బస్టాండ్ యధావిధిగా కొనసాగించాలని, మరియు కొండపైకి ఆటోలను అనుమతించాలని, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, పాత హై స్కూల్ గ్రౌండ్ లో భక్తుల సౌకర్యం కోసం వెయ్యి గదుల నిర్మాణం చేయాలని, రిటైర్డ్ అయిన దేవస్థానం ఈఇను తొలగించి ఐఏఎస్ అధికారులు నియమించాలని పట్టణంలోని బిడ్జిని తొలగించాలని డిమాండ్ చేస్తూ యాదగిరి గుట్ట పట్టణంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, బిజెపి, అమ్ ఆద్మీ పార్టీ, ఎమ్మార్పీఎస్, టీసీ సంఘం, విద్యార్థి, యువజన, మహిళా సంఘాలు, ఆటో కార్మికులతో కలిసి పై హక్కుల సాధన కొరకు ఐక్య కార్యచరణ కమిటీ వేసుకొని పోరాటం చేస్తూ బందును కూడా విజయవంతంగా చేయడంతో ఈ ఉద్యమం బలపడుతుందని అసూయతో బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బస్టాండ్ కోసం ఏ రోజు పోరాటం చేయని సిపిఐ పార్టీ రాజకీయ ప్రయోజనాల కొరకు నేడు ద్వంద నీతిని అవలంబిస్తుందని మా పార్టీ పైన చేసిన అబద్ధపు ఆరోపణలు మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తాముబస్టాండు యధావిధిగా ఉండాలని 2017 సంవత్సరంలో పట్టణ ప్రజలతో పదివేల సంతకాలు సేకరణ చేసి జిల్లా కలెక్టర్ గారికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి విన్నవించడం జరిగింది. అదేవిధంగా 2019లో మండలంలోని సమస్యలన్నీ పరిష్కరించాలని మూడు రోజుల పాదయాత్ర నిర్వహించి ఎమ్మార్వోకు మెమొరడం ఇచ్చే సందర్భంగా బస్టాండ్ యధావిధిగా ఉంచాలని ఆ సందర్భంగా కూడా వినతిపత్రం ఇచ్చామన్నాకు.బస్టాండ్ యధావిధిగా ఉంచాలని ఆర్టీసీ డిపో ముందు ధర్నా చేసి వినతి పత్రం అందజేశామన్నారు.. ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తున్న తమ పార్టీ పైన తప్పుడు ఆరోపణలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఇటువంటివి తప్పుడు ఆరోపణ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు బస్టాండ్ పైన రెండు నాలుకల ధోరణి మీరే అవలంబిస్తున్నారని అనడానికి ఈ రోజు మీరు మాట్లాడుతూ వచ్చిన కథనాలే నిదర్శనం అన్నారు. ఈ సమావేశం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్ మండల కార్యవర్గ సభ్యులు అరే పుష్ప, పేరబోయిన బంగారు, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు కంబాల వెంకటేష్, మన్సూర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

మరో వివాదంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి..

- చెరుకు సుధాకర్ ఆయన కొడుకు చస్తారంటూ బెదిరింపు
- సోషల్ మీడియాలో ఆడియో వైరల్

నవతెలంగాణ-నల్లగొండ

సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరో వివాదంలో చిక్కుకున్నారు. ఏకంగా టీపీసీసీ ఉపాధ్యాక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ కుమారుడు డాక్టర్ సుహాస్‌కు ఫోన్ చేసి మీ ఇద్దరిని తన అభిమానులు చంపుతామని వంద వెహికిల్స్‌లో తిరుగుతున్నారని, వారం రోజుల్లో చంపేస్తారని తీవ్ర పదజాలంతో బెదిరించిన ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. తీవ్ర పదజాలంతో సుధాకర్‌ను తిడుతూ సుహాస్‌కు ఫోన్ ఆడియోలో వెంకట్‌రెడ్డి తీవ్ర పదజాలంతో చెరుకు సుధాకర్‌ను తిడుతూ.. మీ నాన్న వీడియో చూసావా అంటూ సుహాస్‌తో మాట్లాడారు. ఇప్పటికే నన్ను వందసార్లు తిట్టాడని నెల రోజుల నుంచి ఓపిక పడుతున్నానని, వందకార్లలో తన అభిమానులు బయలుదేరారని, వాడిని ఎక్కడ దొరికితే అక్కడే చంపుతారని హెచ్చరించారు. నిన్న మొన్న పార్టీలోకి వచ్చి నన్ను విమర్శిస్తాడా.. వాడిని వదిలేది లేదన్నారు. వాడు క్షమాపణ చెప్పకపోతే వాడిని చంపుతారని, ఇంటి పార్టీ ఏందిరా.. అతను పీడీ యాక్ట్ కేసులో జైల్లో పడితే తాను ఒక్కడినే వెళ్లి పరామర్శించానని, కౌన్సిలరర్‌గా గెలవనోడు పదే పదే నన్ను విమర్శించడం ఏమిటంటూ కోమటిరెడ్డి మండిపడ్డారు. 25 ఏళ్ల రాజకీయ జీవితంలో లక్షల మందిని బతికించిన నేను.. వారిలో చాలామంది ఇప్పటికే తనపై చెరుకు సుధాకర్ చేసిన విమర్శల పట్ల మండిపడుతూ అతడిని చంపుతామంటూ బయలుదేరారని, తాను ఎంతమందినని ఆపుతానని, నిన్ను కూడా చంపేస్తారు.. నీ హస్పిటల్ ఉండదు.. అని ఫోన్‌లో సుహాస్‌ను బెదిరించిన ఆడియో ఫోన్ కాల్ రికార్డు వైరల్‌గా మారిపోయింది.

ముందు విశ్వసనీయత నిరూపించుకోవాలి

కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్

వెంకట్‌రెడ్డి సీడబ్ల్యూసీని అడిగే ముందు ఆయన దక్షిణ తెలంగాణలో పార్టీ బలోపేతం కోసం పని చేయాలన్నారు. అలాగే పార్టీలో ఆయన విశ్వసనీయత పెంచుకోవాలని, ముందుగా మునుగోడులో తన తమ్ముడి విజయం కోసం పని చేసిన కాంగ్రెస్ పార్టీ వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయనే స్వయంగా రికమండ్ చేసి తన విశ్వసనీయత నిరూపించుకోవాలని సుధాకర్ అన్నారు. పార్టీ కోసం గట్టిగా పని చేసి విశ్వసనీయత నిరూపించుకొని, వెంకట్‌రెడ్డికి సిడబ్ల్యూసి దక్కితే తానే మొదట ఆయనకు దండ వేస్తాను అన్నారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని శ్రీ గాయత్రి హైస్కూల్ కరస్పాండెంట్ భీమిడి సుభాశ్‌రెడ్డి తెలిపారు. శనివారం రాత్రి చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ గాయత్రి హైస్కూల్ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు పలువురిని అలరించాయి. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులను తమ పాఠశాలలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కిందిస్థాయి నుండే విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించడం కోసం ఈ పాఠశాల ప్రారంభించిన తక్కువ సమయంలోనే అనేక అవార్డులు సాధించారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి విద్యాసంస్థల ఛైర్మన్ బండారి మయూర్‌రెడ్డి, పాఠశాల ఇన్‌ఛార్జీ త్రిశాలాదేవి, ప్రిన్సిపాల్ కోడెల ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా సర్పంచ్ మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని వెల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదివారం మండలంలోని వెల్లంకి గ్రామంలో గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి కేక్ కట్ చేసి మహేందర్ రెడ్డి కి తినిపించారు. ఈ సందర్భంగా వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన సందర్భంగా గ్రామపంచాయతీ నూతన భవనాన్ని గ్రామానికి అంకితం ఇవ్వడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఎడ్ల మహేందర్ రెడ్డి తల్లిదండ్రులైన ఎడ్ల సుదర్శన్ రెడ్డి - జయమ్మలను ఈ సందర్భంగా మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేకంగా సత్కరించారు. కుమారుడు మహేందర్ రెడ్డి గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి చేయడం సంతోషంగా ఉందని, మరింత అభివృద్ధి చేయాలని మహేందర్‌రెడ్డి తల్లి జయమ్మ ఆనంద భాష్పాల మధ్య కొడుకును అభినందించారు.

గుదిబండలా గ్యాస్ సిలిండర్ ధరలు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పేదల కడుపు కొట్టి, కార్పొరేట్ పెద్దలకు మోడీ సర్కార్ దోచి పెడుతోందని, పెరిగిన సిలిండర్ ధరలు సామాన్య ప్రజలకు గుదిబండలా మారాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పగిళ్ళ లింగారెడ్డి అన్నారు.ఆదివారం. పోచంపల్లి పట్టణ కేంద్రంలో గ్యాస్‌పొయ్యితో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాల కాలంలో, సుమారు 13 సార్లు గ్యాస్ ధరలను పెంచి, పేద, మధ్యతరగతి ప్రజల, పై విపరీతమైనటువంటి భారాలు వేసిందన్నారు.2014లో 410 ఉన్న గ్యాస్ ధర, 2023 నాటికి 1155 రూపాయలకు పెంచిందన్నారు. ఇప్పటికే %+రూ% పేరుతో, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచటం తోపాటు, ఉప్పు, పప్పు, పాలు లాంటి వాటిపై పన్నులు వేసి, ప్రజలను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేయడమేకాక, రోజు ప్రజలు వాడుకునే గ్యాస్ సిలిండర్ ధరల్ని పెంచడం మూలికే నక్కపై తాటిపండు పడ్డ విధంగా ఉందన్నారు. కేంద్రం పేదల కడుపు కొట్టి, ఆధాని, అంబానీ, సంస్థలకు లాభం చేకూర్చేవిధంగా, కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని, వారి సంస్థలు దేశంలో కోట్లు కోల్ల గొడుతున్న, నోరు విప్పని మోడీ సర్కార్, సామాన్య పేద ప్రజలపై పన్నులు వేయడంలో వెనుకాడడం లేదని, విమర్శించారు. బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, ప్రజా స్వామ్య వాదులు, ప్రజలు, మేధావులు, వ్యతిరేకించాలని, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే, నిరసన, పోరాట కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో కోట రామచంద్రారెడ్డి మంచాల మధు కల్యారి బిక్షపతి మారాల మల్లారెడ్డి దుబ్బాక జగన్ లక్ష్మయ్య యాదగిరి పాల్గొన్నారు.

ఉత్సవాలకు రామలింగేశ్వరస్వామి ఆలయం ముస్తాబు

- నేటి నుంచి స్వామివారి కల్యాణమహోత్సవాలు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం ఉత్సవాలకు ముస్తాబైంది. నేటి నుంచి 14 వరకు స్వామి కల్యాణోత్సవాలు జరగనున్నాయి. స్వామివారి సేవలో ఉపయోగించే గరుడ, అశ్వ, పల్లకి, రథం, శేషవాహనాలను నిర్వాహకులు ఆదివారం భక్తి శ్రద్ధలతో శుభ్రం చేశారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీడ కోసం చలువ పందిరి, తాగునీటి సదుపాయం తదితర ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ మంజూరు చేసిన రూ.10 లక్షలతో ఆలయ ఆవరణ మొత్తం సీసీ చేశారు.

ఆలయ ముఖద్వారం ప్రత్యేకత

ఆలయాన్ని కాకతీయుల కాలంలో నిర్మించారు. ఆలయాన్ని పూర్తిగా పెద్ద పెద్ద రాతి బండలతో శిల్ప కళా సంపద ఉట్టి పడేలా నిర్మించారు. ఆలయం చుట్టూ నేల బయ్యారం కూడా ఉంది. త్రేతాయుగంలో శ్రీరాముడు ఈ ప్రాంతానికి వచ్చి ఇక్కడ శివలింగాన్ని ప్రతిష్ఠించడంతో ఆలయానికి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంగా పేరు వచ్చిందని పెద్దలు చెబుతుంటారు. అన్ని ఆలయాల ముఖ ద్వారాలు తూర్పుకు ఉండగా రామలింగేశ్వర స్వామి ఆలయ ముఖద్వారం పడమర వైపుకు ఉండడం ఇక్కడి ప్రత్యేకత. ప్రతియేటా స్వామివారి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. స్వామివారి కళ్యాణం, అగ్నిగుండాలు ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. మోత్కూర్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

కల్యాణంతో ఉత్సవాలు ప్రారంభం

ఉత్సవాలు స్వామివారి కళ్యాణంతో ప్రారంభమవుతాయి. సోమవారం అర్ధరాత్రి(తెల్లవారుజామున) ఆలయ ఆవరణలోని కళ్యాణ మండపంలో శివపార్వతుల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తారు. కళ్యాణం అనంతరం రాత్రికి పార్వతి సమేతుడైన శ్రీ రామలింగేశ్వరున్ని భక్తులు, ఆలయ నిర్వాహకులు పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగిస్తారు. తమ ఇళ్ల ముందుకు వచ్చిన స్వామివారికి మంగళ హారతులు పట్టి, టెంకాయలు కొట్టి పూజలు చేస్తారు. 8న గరుడసేవ, 9న హరికథ, 10న రథోత్సవం, 11న సాంస్కృతిక కార్యక్రమాలు, 12న అగ్నిగుండాలు, 13న భజనలు, 14న దోపోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి.

ఏర్పాట్లు పూర్తి చేశాం

గుండగోని రామచంద్రు, ఆలయ కమిటీ అధ్యక్షుడు

స్వామివారి కల్యాణోత్సవాలకు ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. భక్తులకు నీడ కోసం చలువ పందిరి, టెంట్లు వేశాం. మంచి నీటి వసతి కల్పించాం. వారం రోజులపాటు జరిగే ఉత్సవాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవ్వాలి.



ఆలేరు పట్టణ అభివృద్ధికి కృషి

- మాజీ ఎంపీ బూర నర్సయ్య

ఆలేరుటౌన్ :నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తున్నామని మాజీ భువనగిరి పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య, సుధగాని ఫౌండేషన్ చైర్మన్ సుధగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు.మండల కేంద్రంలో ఆదివారం పట్టణానికి చెందిన చిక్క శ్రవణ్, కొంతం వెంకట్‌రెడ్డి, చింతకిందిశంకర్, కటకం సుధాకర్ , చింతకింది వెంకటేష్ బీజేపీలో డాక్టర్ బూర నర్సయ్య, హరిశంకర్‌గౌడ్ సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకు న్నారు.వారి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో పార్లమెంటు సభ్యునిగా యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధికి పాటుపడ్డానన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరునియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, బడుగు జహంగీర్, దూసరి రాఘవేంద్ర గౌడ్, సముద్రల కల్పన , కామిటికారి క్రిష్ణ ,వడ్డేమాన్ కిషన్, సముద్రల శ్రీనివాస్, తోట మల్లయ్య నంద గంగేష్ దశరథ, హస్తం అంజనేయులు, రాజుగౌడ్, బాలరాజు పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ

ఆలేరురూరల్:ఆలేరు మండలం గొలనుకొండ గ్రామానికి చెందిన క్రైస్తవ మతం వాస్తవ్యులు ముగ్గు సారమ్మ సమ్మయ్య క్రైస్తవ మతం వీడి స్వధర్మం లోకి రావడంతో విశ్వహిందూ పరిషత్ ప్రాంత సహా య కార్యదర్శి తోట భాను ప్రసాద్ జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ వారి కుటుంబ సభ్యులకు చీరలు పాయింట్ సెట్టు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోగల సందీప్ ,కేమిటి కారి కృష్ణ ,పూస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

యాదగిరిగుట్టరూరల్:యాదగిరిగుట్ట పట్టణం మూడవ వార్డులో ఆదివారం నాడు ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన బరిగే సాయిలు కుటుంబానికి బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 5000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. మూడవ వార్డ్ అధ్యక్షులు ఆకుల బాల నరసింహ యాదవ్, ఆకుల శ్రీనివాస్ యాదవ్, గౌటీ సదానందం, బరిగే జానీ, బరిగే చిన్న జానీ, బరిగే రామచందర్, పల్లెపటి రాంనర్సయ్య, పుచుల వెంకటేష్, బరిగే సత్తయ్య, బరిగే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యంత్రం సహాయంతో క్రీడా మైదానం చదును



నవతెలంగాణ-ఆలేరుటౌన్

పురపాలక సంఘంలోని రెండో వార్డు సాయిగూడెం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆదివారం పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య స్థానిక కౌన్సిలర్‌తో కలిసి మైదానం, యంత్ర సహాయంతో చదును చేయించారు.క్రీడామైదానం ఏర్పాటు చేయుటకు సాయిగూడెంకు చెందిన అఖిలపక్ష కమిటీ నాయకులు కలిసి పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎర్ర దేవదానం, మైల శ్రీశైలం, బీజనా బాలరాజు, శ్రీనివాసు,పవన్, మహేందర్, సాయి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా వైద్యం అందించేందుకే ఆయుష్మాన్ భారత్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం కోసమే ప్రధాని నరేంద్రమోడీ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టారని బీజేపీ ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో కురుమ సంఘం వద్ద ఆయుష్మాన్ భారత్ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ ద్వారా తెల్లరేషన్ కార్డుదారులకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఐదు లక్షల ఆరోగ్యబీమా చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట మల్లయ్య, నాయకులు తోట వెంకటయ్య,పస్తం ఆంజనేయులు, పత్తి రాములు, ఎగ్గిడి సిద్దులు,జూల శ్రీధర్, పగడాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అరూర్‌వెల్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ



నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలపరిధిలోని అరూర్ గ్రామంలోని హెల్త్‌వెల్‌నెస్ సెంటర్ మహిళా దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చిట్టెడి జయమ్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ వేణు మాధవి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే దేశ ఆరోగ్యమని, మహిళలు అన్ని రంగాలలో అభ్యున్నతి సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శోభారాణి, సంఘ బంధం అధ్యక్షురాలు రమ అలివేలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

డప్పు కలబృందానికి డ్రెస్సులు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరురూరల్



ఆలేరు మండలం శారాజీపేట మిత్ర డప్పు కళాబృందానికి ఆదివారం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కంతి మధు డ్రెస్సులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కళాబృందం వారు మధుకు ధన్యవాదాలు తెలియజేసి శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కంతి నాగరాజు, జేరిపోతుల గణేష్, చిలుకు ప్రశాంత్, శ్రీనివాస్ ,రవి ,రమేష్, చంద్రశేఖర్, దిలీప్ ,నరేష్ ,బాబు ,సందీప్ ,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల ప్రోత్సాహకాలను పెంచాలి



నవతెలంగాణ-ఆలేరురూరల్

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుంచి ఇస్తున్న ప్రోత్సాకాలను పెంచాలని తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు గంట నాగయ్య ఎదులాపురం గోపాలరావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఆదివారం మండలంలోని కొలనుపాక గ్రామంలో జిల్లా తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ ద్వితీయ మహాసభ పురస్కరించుకొని బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వారు హాజరై పెండ్లి, ప్రసూతి కానుకలకు 30 వేల రూపాయల నుండి ఒక లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ప్రభుత్వం గతేడాది మేడేకు భవన నిర్మాణ కార్మికులకు లక్ష ద్విచక్ర వాహనాలను ఇస్తానని వాగ్దానం చేసి నేటికీ అమలు చేయలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్దన్, జిల్లా అధ్యక్షుడు పద్మా సుదర్శన్, కుమార్, నర్సింగరావు, వెంకటేష్, శ్రీశైలం, మల్లేష్ శేఖర్,నర్సింహాచారి, మధు, పరుశరాములు,సంపత్,ఎల్లేష్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం

నవతెలంగాణ-ఆత్మకూర్ఎం

శత్రువులు, సాంఘిక శత్రువుల తమపై దాడి చేసినప్పుడు తమను తాము కాపాడుకొనుటకు ఆత్మరక్షణకు కరాటే ఎంతో తోడ్పడుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు సూదగని హరిశంకర్‌గౌడ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని జెఎస్ ఫంక్షన్‌హాల్లో విక్టరీ షాడోఖాన్ టె అసోసియేషన్ ఆధ్వర్యంలో 2023 సౌత్ ఇండియన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే క్రీడోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ప్రత్యేకంగా కరాటే క్లాసులను నిర్వహించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాలలో నీ విద్యార్థులకు కరాటే టోర్నమెంట్ నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు నిర్వాహకులను అభినందించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్ ఎస్సై జి మధు సర్పంచ్ జన్నాయి కోడె నగేష్ ఎంపీటీసీ యాస కవిత సినీ హీరో రణధీర్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ కరాటే చీఫ్ ఎగ్జిమినర్ ఆఫ్ ఇండియా ఆర్ మల్లికార్జున్ నాయకులు కాశీనాథ్ చెరుకు విష్ణు ప్రగతి మచ్చ గిరి మాద రవి తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ



దశ దిన కర్మకు సాయం అందజేత



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇటీవల జప్తివీరప్పగూడెం గ్రామంలో అకాల మరణం చెందిన పేయ్యల పెద్ద బుచ్చయ్య, అన్నారం గ్రామంలో పెద్ద ఈదమ్మ కుటుంబ సభ్యులకు ఆదివారం 5 వేలు, 50కేజీ బియ్యం చొప్పున ఎంపీటీసీ వంకాయలపాటి రత్నకుమారి చలపతిరావు, గ్రామ పెద్దల సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జిందా , మాజీ సర్పంచ్ వెంకటయ్య, పేలపోలు సైదయ్య,పేలపోలు శ్రీనివాస్, మోహన్, నవీన్, కందుల శ్రీనివాసరెడ్డి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్ పల్లి మండల పరిధిలోని దాసరిగూడెం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో పిడబ్ల్యుడి రోడ్డు నుండి గ్రామానికి వెళ్ళే రహదారి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం జిల్లా పరిషత్ ఛైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరు శంకర్ ఆ గ్రామ సర్పంచ్ ఉప్పుల అనంత లక్ష్మి రాంరెడ్డి , ఉప సర్పంచ్ శంకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మాజీ పీఏసీఎస్ చైర్మెన్ వెంకట్ రెడ్డి ,రేగట్టే నారాయణ రెడ్డి ,వార్డు సభ్యులు శాపల్లి సర్పంచ్ కర్నాటి ఉపేందర్ , యల్లారెడ్డి గూడెం సర్పంచ్ మేడి పుష్పలత శంకర్, దాసరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరించారు... ఎంపిక మరిచారు

- జిల్లాకు 109 రాయితీ రుణాల మంజూరు
- ఉపాధి యూనిట్ల కోసం మైనార్టీ యువత ఎదురుచూపులు
- ఎంపిక చేయాలంటే జంకుతున్న అధికారులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని మైనార్టీ యువత స్వయం ఉపాధి కల్పన కోసం 109 యూనిట్లు మంజూరు చేసింది. గడిచిన ఏడు సంవత్సరాల అనంతరం రాయితీ రుణాలను మంజూరు చేయడంతో వాటి కోసం మైనార్టీ యువత ఎంతగానో ఆశతో ఎదురుచూస్తోంది. జిల్లాకు కేటాయించిన యూనిట్‌ల మంజూరు కోసం అధికారులు దరఖాస్తుల ప్రక్రియను గత డిసెంబర్ 19న ప్రారంభించగా జనవరి 1న స్వీకరణ గడువు ముగిసింది. ఆయా దరఖాస్తులను సంబంధిత మండలాలు, మున్సిపాలిటీలకు జిల్లా యంత్రాంగం పంపింది. లక్ష్యానికి అనుగుణంగా ఎంపిక చేసి పంపాలని సూచించింది. దాదాపు రెండు నెలలు కావస్తున్నా అధికారులు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మొదలు పెట్టకపోవడం గమనార్హం. దరఖాస్తులు మాత్రం స్వీకరించిన అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయడం మాత్రం మరిచారు. అధికారులు గత నెల చివరి వారంలోనే లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేసి జిల్లా కలెక్టర్ అనుమతితో తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ హైదరాబాద్ వారికి ఎంపికైన అర్హుల జాబితాను పంపించవలసి ఉండగా ఆ ప్రక్రియను నేటికీ అధికారులు పూర్తి చేయలేకపోవడం గమనార్హం. దీంతో రాయితీ రుణాల కోసం ఎదురుచూస్తున్న మైనార్టీ యువతకు ఎదురుచూపులే మిగిలాయి.



జిల్లాలో జనాభా.. యూనిట్లు.. దరఖాస్తులు

నల్లగొండ జిల్లాలో మైనార్టీ జనాభా 2011 జనాభా లెక్కల ప్రకారం 99,547 గా ఉంది. వీరి కోసం ప్రభుత్వం 109 రాయితీ రుణాల యూనిట్లను మంజూరు చేసింది. జిల్లావ్యాప్తంగా మొత్తం 4,864 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా నల్లగొండ మున్సిపాలిటీ నుండి ఎనిమిది వందల నలభై దరఖాస్తులు రాగా అతి తక్కువగా నందికొండ మున్సిపాలిటీ నుండి ఒకే ఒక దరఖాస్తు వచ్చింది. ఈసారి మహిళలకు 33 శాతం వికలాంగులకు ఐదు శాతం రుణాలను కేటాయించారు.

రాయితీ...రుణాలు

ఈ ఆర్థిక సంవత్సరం మైనార్టీ యువతకు స్వయం ఉపాధి పథకాల కోసం 109 యూనిట్లను లక్ష్యంగా నిర్దేశించారు. అంచనాకు మించి దరఖాస్తులు వచ్చాయి. 4864 దరఖాస్తులు రావడంతో లబ్ధిదారుల గుర్తింపు అధికారులకు పరీక్షగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన 109 యూనిట్లలో 76 యూనిట్లు లక్ష రూపాయల వి కాగా, 33 యూనిట్లు రెండు లక్షల వి ఉన్నాయి. లక్ష రూపాయల రుణాలకు 80 వేల రూపాయల రాయితీ ఉండగా రెండు లక్షల రూపాయలకు లక్షా నలభై వేల రాయితీ ఉంది. మొత్తం 109 యూనిట్లకు 1.7 కోట్ల రూపాయలు రాయితీ రూపంలో అందుతుంది. రాయితీ పోను మిగతా మొత్తం బ్యాంకు రుణం లేదా లబ్ధిదారుల వాటా ధనం కింద భరించేందుకు వెసులుబాటు కల్పించారు.

ఎంతో కాలానికి రుణాలు..

ప్రభుత్వం గడిచిన ఏడు సంవత్సరాల లో ఎప్పుడు రాయితీ రుణాలను జిల్లాకు మంజూరు చేయలేదు. ఈ ఆర్థిక సంవత్సరం మాత్రమే రుణాలను మంజూరు చేసింది. 2015 -16లో అప్పటి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు 167 యూనిట్లను మంజూరు చేసింది. 2016 - 17 నుండి 2021- 22 వరకు మంజూరు చేయలేదు. 2022-23 ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాయితీ రుణాలను మంజూరు చేసింది. అయితే 2018 - 19 ఆర్థిక సంవత్సరంలో 50 వేల రుణాలను కేవలం 11 మంది కి మాత్రమే అందించారు. వారు కూడా 2015 - 16 లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులలో అప్పట్లో ఎంపిక కాని వారికి రుణాలను అందించారు. మైనార్టీ నాయకులు మాత్రం 2014 ముందు అప్పటి ప్రభుత్వం రాయితీ రుణాలను ప్రతి ఏడాది మంజూరు చేసేదని పేర్కొంటున్నారు. ఇంతకాలం తర్వాత రుణాలను మంజూరు చేయడంతో ఎంతగానో ఎదురు చూడాల్సి వస్తుంది అంటున్నారు. ఎలాంటి రాజకీయ పైరవులకు తావు లేకుండా నిరుపేదలైన మైనార్టీ యువతకు రుణాలను మంజూరు చేయాలని కోరుతున్నారు. అయితే యూనిట్లు తక్కువగా ఉండి దరఖాస్తులు ఎక్కువ రావడంతో పైరవీకారులు పెరిగారని లబ్ధిదారుల ఎంపిక ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు తలనొప్పిగా మారిందని ఎంపిక ప్రక్రియ మొదలు పెట్టాలంటే జంకుతున్నారని పేర్కొంటున్నారు.

ఎంపీడీవోల అలసత్వం..

నల్లగొండ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఎంపీడీవోలలో ఎక్కువ శాతం మంది ఎంపీడీవోలు విధులను సక్రమంగా నిర్వహించకుండా అలసత్వం ప్రదర్శిస్తున్నారని కొంతమంది జిల్లా అధికారులే స్వయంగా పేర్కొనడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయటంలో పూర్తిగా విఫలమవుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. సంబంధిత శాఖల మంత్రులు, ప్రిన్సిపల్ సెక్రెటరీ లు వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించి పనులపై దిశా నిర్దేశం చేసినా ఫలితం లేకుండా పోతుందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఉపాధి హామీ పనులను కూలీలకు పనులు కల్పించడంలో విఫలమయ్యారని, అందువల్లే జిల్లా స్థానం 19 నుండి 30 కి చేరిందని అంటున్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి కూలీలకు పనులు కల్పించడంలో, గ్రామ పంచాయతీల పన్ను వసూలు పర్యవేక్షణలో, నర్సరీ మొక్కల పెంపకం, ఇప్పుడు మైనార్టీ సంక్షేమ శాఖకు సంబంధించిన రుణాల మంజూరు కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఇలా అన్నింటిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రాయితీ రుణాల కోసం అందిన దరఖాస్తులను ఇప్పటికే మండలాలు, మున్సిపాలిటీలకు మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు నెలన్నర క్రితమే పంపించారు. జనాభా ఆదారంగా లక్ష్యాలు కేటాయించారు. ఇందుకు అనుగుణంగా అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేసి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయానికి పంపాల్సి ఉంది. మండల స్థాయిలో ఆ బాధ్యత ఎంపీడీవోలు, మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్ల పైనే ఉంది. ఇంకొంత కాలం ఆలస్యం అయితే సబ్సిడీ రుణాలు ప్రక్రియను ఆపివేసే అవకాశం కూడా ఉందని గతంలో కూడా జరిగిందని మైనార్టీ శాఖకు సంబంధించిన అధికారులు పేర్కొంటున్నారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి మైనార్టీ రుణాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ త్వరగా జరిగేలా చూడటమే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, మండల స్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు పేర్కొంటున్నారు.

రెండు, మూడు సార్లు లెటర్లు పెట్టాం...
గోశిక బాలకృష్ణ (జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి)



రాయితీ రుణాలకు సంబంధించి ఎంపిక చేసిన అర్హుల జాబితా మండలాలు, మున్సిపాలిటీల నుండి నేటికి రాలేదు. త్వరగా పంపాలని చాలాసార్లు చెప్పాం. రోజు ఫోన్లో మాట్లాడుతున్నాం. రెండు, మూడు సార్లు లెటర్లు కూడా పంపించాము. ఇంతవరకు దరఖాస్తులు రాలేదు. చివరి ప్రయత్నంగా కలెక్టర్ ద్వారా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు లెటర్లు పంపిస్తాం.

పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా విస్తృత సమావేశం ఆదివారం నల్లగొండ పట్టణంలోని మల్లు వెంకట్ నరసింహారెడ్డి విజ్ఞాన కేంద్రంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కరీమున్నీసా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికులకు సుమారుగా ఐదు నెలల నుంచి పెండింగ్ బిల్లు ఉన్నాయని, ప్రభుత్వం బిల్లులు ఇవ్వడంలో తాత్సారం వహిస్తుందని, వెంటనే పెండింగ్ బిల్లులు మంజూరు చేసి కార్మికులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళా సాధికార దినోత్సవం సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ముఖ్యమంత్రి ప్రకటించిన గౌరవ వేతనం ప్రకటించిన నాటి నుండే ఇవ్వాలని, ఈ పథకంలో పనిచేస్తున్న వారు అత్యధికులు దళితులు, బీసీలు, మైనార్టీలు వెనుకబడిన తరగతుల వారే ఉన్నారని, వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం బియ్యం సరఫరాలో కూడా మధ్యాహ్న భోజన కార్మికులపై వ్యత్యాసం చూపిస్తుందని అన్నారు. మంచి బియ్యం రాక అన్నం మెత్తగా కావడం పలుకులు కావడం జరిగితే దానికి మధ్యాహ్న భోజన కార్మికులను బాధ్యులు చేసి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 5న చలో ఢిల్లీకి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ మాట్లాడుతూ వంట షెడ్డులేని ప్రతి పాఠశాలలో వంట షెడ్డు నిర్మించి, పథకం ప్రారంభం అయినప్పుడు ఇచ్చిన వంట పాత్రలు కావడం వలన అవి పల్చ భారీ వండిన పదార్థాలు అడుగంటుతున్నవి కావున ప్రభుత్వం కొత్త వంట పాత్రలు ఇవ్వాలని, కార్మికులకు కాటన్ దుస్తులు ఇవ్వాలని, వంటగ్యాసు పూర్తిగా సబ్సిడీపై ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లుల కోసం మార్చి 10వ తేదీన ఎంఈఓ కార్యాలయం ముందు మార్చి 13వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు కార్మికులు పెద్ద ఎత్తున కదిలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పోలగాని యాదమ్మ సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, పానుగంటి లక్ష్మమ్మ, యూనియన్ ప్రచార కార్యదర్శి కోలేటి ముత్తమ్మ, జిల్లా నాయకులు గంగుల దమయంతి, దొడ్డి అండాలు, అనుముల అలివేలు, బుల్లెద్దు నీలమ్మ, మారేపాక లక్ష్మమ్మ, చామకూర రాములమ్మ, చిత్రం విజయ్, చిత్రం మల్లేష్, కొత్తలూరు స్వరాజ్యం, ఏకుల మహేశ్వరి, దండంపల్లి పార్వతమ్మ ,ఎల్లమ్మ ,ప్రేమలత పద్మ ,బొప్పని గోవర్ధనమ్మ, లక్ష్మమ్మ వేముల ఇందిరా, పందుల ముత్యాలు, బొజ్జ అలివేలు, చుక్క సైదమ్మ, ఎల్లమ్మ మల్లమ్మ, బాలమని, ప్రమీల సుమలత భారతమ్మ సత్తమ్మ, వెంకటమ్మ లింగమ్మ, ధనమ్మ రామేశ్వరి, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులందరికీ గొర్రెలు పంపిణీ చేయాలి

- మార్చి 14 న జీఎంపీఎస్ జిల్లా సదస్సు
- జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులందరికీ గొర్రెలు పంపిణీ చేయాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండలో జరిగిన జీఎంపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గొర్రెల కాపరులకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాల్లో పూర్తి కావాల్సిన గొర్రెల పంపిణీ పథకం ఐదు సంవత్సరాలు అయిపోయినా నేటికీ మొదటి విడత కూడా పూర్తి కాలేదని అన్నారు. పీఎంఈజీపి, ఎన్ ఎల్ ఎస్ ఎం వంటి సబ్సిడీ పథకాలు నిజమైన లబ్ధిదారులకు ఇవ్వటం లేదని ఇతర వర్గాలకు సంబంధించిన బ్యాంకుల్లో పరపతి కలిగిన వాళ్ళు ఈ పథకాలను ఉపయోగించుకొని లబ్ధి పొందుతున్నారని తెలిపారు. పశువైద్యశాలల్లో ఉన్న ఖాళీలను గొర్రెల కాపరులు చదువుకున్న యువకులకు శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు సాగర్ల మల్లేష్, నల్లబోతు సోమయ్య, జాల ఆంజనేయులు ,ముక్కామల యాదయ్య, వల్లపు వెంకన్న, నరసింహ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

- సీపీఐ(ఎం) డిమాండ్

నవతెలంగాణ-నల్లగొండ

మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యాస్ ధరలు మూడు రెట్లు పెరిగాయని పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభ కృష్ణారెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం పట్టణంలోని బస్టాండ్ రోడ్‌లో 43 వ వార్డు శాఖ ఆధ్వర్యంలో కట్టెల పొయ్యిపై వంట చేస్తూ ఖాళీ సిలిండర్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో వంట గ్యాస్ ధర 400 రూపాయలు ఉండగా నేడు 1.174 పెరిగిందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నిత్యవసర ధరలు పెంచుతుందని నిరసనలు తెలియజేస్తే దేశం కోసం ధర్మం కోసం ప్రజలు భరించాలని బీజేపీ చెప్తుందని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి రాకముందు 64 సంవత్సరాలు కాలంలో దేశం అప్పు 62 లక్షలు కోట్లుఅయితే ఒక బీజేపీ పాలనలో 2021, 2022 నాటికి 73 లక్షల కోట్లు అదనంగా అప్పు చేసిందని, గత సంవత్సరం నాటికి ఈ దేశం అప్పు 135 లక్షల కోట్లుకు చేరుకుందని పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాలలో ఎన్నికలు మోయగానే



ప్రజలపై భారాలను మోయడం దుర్మార్గమైన చర్య అని పెంచిన ధరలు తగ్గించాలని, పెట్రోల్, డీజిల్ పై జీఎస్టీ నిషేధించాలన్నారు. పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ సభ్యులు కుంభం లక్ష్మమ్మ, కార్తీక్, నాయిని నర్సమ్మ, శ్యామల ప్రసన్న , శివమ్మ, జాన్‌రెడ్డి, ఎస్.విష్ణుమూర్తి, గోపాల్‌రెడ్డి, మునెమ్మ పార్వతమ్మ, గనిపల్లి రాములు, బట్టు సత్తయ్య, బట్టు నిర్మల, బీబమ్మ తదితరులు పాల్గొన్నారు.

చెరుకు సుధాకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నేత చెరుకు సుధాకర్‌ను చంపుతానని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా గౌడ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ చెరుకు లింగంగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకట్ రెడ్డి పదే పదే బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని,తన దిగ జారుడుతనానికి నిదర్శనమని, దీనిపై ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

'లింక్ రోడ్లను వెంటనే పూర్తి చేయాలి'

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం నుండి వెల్లంకి, సిరిపురం గ్రామాలకు వెళ్ళే రోడ్లు అధ్వాన్నంగా ఉన్నందున ఆ రోడ్డు పనులు పూర్తి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం నుండి వెల్లంకి, సిరిపురం గ్రామాలకు వెళ్ళే రోడ్లు,హైవే రోడ్డు నుండి పిట్టంపెల్లి రోడ్డు,పిట్టంపెల్లి నుండి చిన్న కాపార్తి గ్రామానికి వెళ్లే రోడ్డును సీపీఐ(ఎం) బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు ఎక్కడికక్కడ గుంటలు పడి, కంకర తేలి ప్రయాణికులకు, రైతులకు అసౌకర్యంగా మారాయన్నారు. ప్రజల రవాణాకు ఇబ్బందికరంగా ఉన్న సిరిపురం, వెల్లంకి వెళ్ళే రోడ్ల పార్మేషను పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ రోడ్లు రెండు కిలోమీటర్ల దూరం కంకర వేసినా అది పూర్తిగా తేలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గుంతలమయంగా మారిన ఈ రోడ్డులకు తగిన నిధులు మంజూరు చేసి, మరమ్మత్తు పనులు చేపట్టకపోతే రాజకీయాలకు అతీతంగా ప్రజలను సమీకరించి ఆందోళన, పోరాటాలు చేయవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రూరల్ మండల కార్యదర్శి అరూరి శీను, మండల నాయకులు నెలికంటి నర్సింహ, గ్రామశాఖ కార్యదర్శి పంది నరేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు అరూరి శంభయ్య, నరసింహ, ఏరుకొండ బసవయ్య, గడ్డం నర్సిరెడ్డి, గడ్డం రామకృష్ణారెడ్డి, అరూరి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.



సీఐటీయూ మహాధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 6న హైదరాబాద్‌లోని లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే సీఐటీయూ మహాధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి కోరారు. ఆదివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కలిసి వేతనాలు వెంటనే సవరించాలన్నారు. ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు రంగాల జీవో నెంబర్ 21, 22, 23, 24, 25 లను గెజిట్ చేయాలని కోరారు. కనీస వేతనం 26వేలు నిర్ణయించాలన్నారు. పేరుగుతున్న శాస్త్ర సాంకేతికత దృష్ట్యా రోజుకు 7 గంటలు, వారానికి ఐదు రోజులు పని దినాలు ఉండాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు పీఎఫ్, ఈఎస్ఐ సెలవులు బోనస్ గ్రాడ్యుటి అమలు చేయాలని డిమాండ్ చేశారు. వలస కార్మికులకు 1979 అంతరాష్ట్ర వలస కార్మికుల చట్టం ప్రకారం హక్కులు, సౌకర్యాలు అమలు చేయాలన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మూడవత్ రవినాయక్, ఆయూబ్, సీఐటీయూ నాయకులు గుణగంటి రాంచంద్రు, బంటు రామారావు, శ్రీను, ప్రసాద్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై క్రిమినల్ కేస్ నమోదు చేయాలి

- బీసీ సంక్షేమ సంఘం డిమాండ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ కుమారుడు డాక్టర్ సుహాస్‌కు ఫోన్ చేసి మీ ఇద్దరిని తన అభిమానులు చంపుతామని వంద వెహికిల్స్‌లో తిరుగుతున్నారని, వారం రోజుల్లో చంపేస్తారని తీవ్ర పదజాలంతో బెదిరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై క్రిమినల్ కేస్ నమోదు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ అగ్రకుల మస్తీ,డబ్బు ఉందనే అహంకారంతో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడు పీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌గౌడ్‌ని చంపడానికి 100 వాహనాలు ఏర్పాటు చేసినట్లు, సుధాకర్ అబ్బాయిని సుహాస్‌ను చంపి, హాస్పిటల్ కూలగొడుతం అని స్వయంగా ఆయన కుమారునికి ఫోన్ చేసి బెదిరించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎంతో మంది దళిత,బహుజన నాయకులను చంపించిన రక్త చరిత్ర వాళ్ళదన దళిత, బహుజన, తెలంగాణ ఉద్యమ కారులందరు ఖండించండి. వెంటనే అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.

నల్లగొండ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ కుమారుడు డాక్టర్ సుహాస్‌కు ఫోన్ చేసి మీ ఇద్దరిని తన అభిమానులు చంపుతామని వంద వెహికిల్స్‌లో తిరుగుతున్నారని, వారం రోజుల్లో చంపేస్తారని తీవ్ర పదజాలంతో బెదిరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై క్రిమినల్ కేస్ నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, మారోజు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టాప్రా నాయకుడి మృతి బాధాకరం

- జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్

నవతెలంగాణ-నల్లగొండ

టాప్రా సీనియర్ నాయకుడు గంటా నర్సిరెడ్డి మృతిచెందడం బాధాకరమని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ ఆదివారం ఆవేదన వ్యక్తం చేశారు. నర్సిరెడ్డి మృతదేహాన్ని సోమవారం జిల్లాకేంద్రం క్రాంతినగర్‌లో ఆయన స్వగృహంలో ప్రజల సందర్శనార్థం ఉంచనున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన స్వగ్రామం నార్కట్‌పల్లి మండలం జువ్విగూడెంలో అంత్యక్రియలు నిర్వహిస్తారని తెలిపారు. సంతాపం చెప్పిన వారిలో గౌరవ అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్, జిల్లా అధ్యక్షుడు నూకల జగదీశ్ చంద్ర, జిల్లా కోశాధికారి ఎండీ . అబ్దుల్ ఖాదర్ ఉన్నారు.

పెద్దగూడెంలో జోరుగా అభివృద్ధి పనులు

- 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పెద్దగూడెం పంచాయతీలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వ హయాంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తు ప్రజలకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుంచి 15 లక్షలు,తెలంగా ప్రభుత్వం నిధులు 20 లక్షలు,ఎం ఎల్ సి నిధుల నుంచి 05 లక్షలు మొత్తం 40 లక్షల నిధులతో పెద్దగూడెం గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా తెలంగాణ ప్రభుత్వ హయాంలో పనులు కొనసాగుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రూ.40 లక్షల వ్యక్తంతో 1600 మీటర్లు సిసి రోడ్ల పనులు సర్పంచ్ కూన్‌రెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో కొనాగుతున్నాయి



వార్డుల్లో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమ్యాయి వీటి అనంతరం మరో 15 లక్షల వ్యయంతో మరిన్ని అభివృద్ధి పనులు చేయనున్నట్లు సర్పంచ్ తెలిపారు. దగ్గరవుండి పనులు పర్యవేక్షిస్తున్నారు మూడు సీసీ రోడ్ల నిర్మాణ చేపడుతున్నారు. గత ఐదు రోజులుగా పనులు జోరుగా కొనసాగుతన్నాయి టీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టడం జరిగింది ఇందులో భాగంగానే పలు సీసీరోడ్డు అభివృద్ధి పనులు జోరందుకున్నాయి.

లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలో టీపీ గౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ చలిదోన ఏకశిలా లక్ష్మీ నరసింహ స్వామి జాతర రథోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నల్లగొండ జిల్లాతో పాటుగా చుట్టుపక్కల జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున ఈ జాతర మహోత్సవంలో పాల్గొని స్వామివారికి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ జాతర మహోత్సవానికి మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటుగా దేవాలయ కమిటీ చైర్మెన్ చిలుకూరి దశరథ, నాంపల్లి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, గౌరారం సర్పంచ్ కొమ్ము యాదమ్మ బిక్షం, తుంగపాడు సర్పంచ్ దండిగా అలివేలు నరసింహ, మాల్ మార్కెట్ డైరెక్టర్ కడారి శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ నాయకులు ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు, పార్టీమండల ప్రధాన కార్యదర్శి కోరే యాదయ్య దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ పంగ దేవేందర్, వట్టి కోటి నరేష్, అందుగుల యాదయ్య, రాపోతు సత్యనారాయణ, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-నాంపల్లి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన 50 లక్షల రూపాయల సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను నాంపల్లి మండల కేంద్రంలో ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో పాటు భారతదేశం అభివృద్ధి చెందాలంటే అది కేవలం బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ సారథ్యంలోనే సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గాదెపాక వేలాద్రి, పెద్దిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నాంపల్లి హనుమంతు, షేక్ చాంద్ పాషా, పంగ కొండయ్య, కోరే కిషన్, కామనబోయిన యాదగిరి, దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, గుండెబోయిన సత్తయ్య, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాంపల్లి సత్తయ్య, తెలంగాణ అమరవీరుల ఆశయాల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరె సాయిరాం, సర్దార్‌నాయక్, విష్ణువర్ధన్ సాగర్, జినుకల పెద్ద యాదయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నూతన భవనానికి భూమిపూజ

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం బీమనపల్లి గ్రామంలో ఆదివారం మునుగోడు మాజీ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కురుమ సంగం నూతన భవనానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ భిక్షంగౌడ్, మాజీ జెడ్పీటీసీ మేతర యాదయ్య, సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, లెంకలపల్లి ఎంపిటిసి ఏర్పుల శ్రీశైలం, మండల పార్టీ నాయకులు మల్గిరెడ్డి గోపాల్ రెడ్డీ,అమరేందర్ రెడ్డీ, పిట్టల శ్రీను, మెందు దిపికరెడ్డి,లింగారెడ్డి, జమ్ముల వెంకటేష్ గౌడ్, శిలివేరు వెంకటేష్, జిల్లా కిషోర్, కురువ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమనర్సయ్యకు సన్మానం
నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు అయినటువంటి ఇమ్మడి సోమనర్సయ్యను శుక్రవారం జరిగిన సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమావేశంలో జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న విషయం విధితమే.ఆదివారం వారి నివాసంలో తిరుమల మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జలగం రామచంద్రయ్యగౌడ్, కార్యదర్శి ఐత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
సోమవారం 06 మార్చి 2023

దుర్గం ప్రభాకర్ జన్మదిన వేడుకలు
నవతెలంగాణ-చివ్వెంల

సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ దుర్గం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఆదివారం ఖాశీంపేటలో గల బేతస్థ ప్రార్ధనా మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో పాస్టర్ హోసన్నాయేసుపాదం, బాబు, రాజు, తీతు, జానయ్య, పద్మక్క, తీరుపతి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మిలియన్ మార్చ్ స్ఫూర్తితో తెలంగాణను కాపాడుకుందాం
నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజల ఐక్యత కు మైలు రాయిగా నిలిచిన మిలియన్ మార్చ్ స్ఫూర్తితో కేసీఆర్ ద్రోహపూరిత, అవినీతి నియంతృత్వ పాలనపై మరోపోరాటం చేసి తెలంగాణను కాపాడుకుందామని తెలంగాణ జనసమితి మండల అధ్యక్షుడు సుమన్‌నాయక్ కోరారు.మార్చ్ 10న హైదరాబాద్‌లో తెలంగాణ జనసమితి నిర్వహించే తెలంగాణ బచావో సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అఖిల్‌నాయక్,పవన్,కల్యాణ్‌నాయక్, సాయికుమార్,మోహన్‌బాబు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదివి పాఠశాలకు మంచిపేరుతేవాలి
నవతెలంగాణ-తిరుమలగిరి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో, పట్టుదలతో చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కోరారు.శనివారం సాయంత్రం తిరుమలగిరి లోని ఫాతిమా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 30 వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత, మండల విద్యాధికారి శాంతయ్య, చైర్మన్ సి.హెచ్ బాలరాజు, కార్యదర్శి రాణి, ప్రిన్సిపాల్ భిక్షపతిగౌడ్, ఏఏఓ అంటోని, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలపై అవగాహన
నవతెలంగాణ-అర్వపల్లి

మండలపరిధిలోని సూర్యనాయక్‌తండా గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు, హరితహారం, సీజనల్ వ్యాధులు ,పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, వివిధ శాఖలపైతెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కళాబృందంచే ఆటాపాట మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డంఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాము,పాక ఉపేందర్, పల్లెల లక్ష్మణ్,గజ మంజుల, నాగలక్ష్మీ, శిరీష, గ్రామస్తులు పాల్గొన్నారు.

కలకోవలో పోలీసుల బందోబస్తు
నవతెలంగాణ-మునగాల

మత్స్యకార్మిక సంఘం ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మండలంలోని కలకోవ గ్రామంలో ఆదివారం పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. గత మూడు సార్లుగా ఎన్నికలు వాయిదా పడుతుండటంతో గ్రామంలో ఘర్షణలు జరిగే అవకాశం వుందని పోలీసులు ముందస్తు బద్రతా చర్యలు చేపట్టారు. సుమారు 300మంది పోలీసులతో పహారా ఏర్పాటు చేశారు. కోదాడ డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి పర్యవేక్షణలో ముందస్తుగా గ్రామంలో కట్టు దిట్టమైన చర్యలు తీసుకున్నారు. అనివార్య కారణాలతో ఎన్నికలు వాయిదా పడటంతో ఏలాంటి ఘర్షణలు తలెత్తకుండా పోలీసులను అప్రమత్తం చేశారు. ఈ బందో బస్తులో మునగాల సీఐ ఆంజనేయులు, మునగాల ఎస్ఐ లోకేష్, ఇంకా పలువురు సీఐలు, ఎస్ఐలు, సివిల్ పోలీ సులు,స్పెషల్ పార్టీ పోలీసులు మహిళా పోలీసులు పాల్గొన్నారు.



ఎరగని స్వామి గౌడుగు నాటక వైభవ రత్న అవార్డు
నవతెలంగాణ-హుజూర్‌నగర్

సర్ సీవీ.రామన్ అకాడమీ సేవా సాంస్కృతిక సంస్థ రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో ఉగాది మహోత్సవ స్వర్ణఖంకన అవార్డును ఆదివారం ఉదయం సికింద్రాబాద్‌లోని హరి హర కళాభవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భం ఆ రుద్రాక్ష వైభవం స్వర్ణఖంకన అవార్డు నాటక వైభవ రత్న అవార్డును ప్రముఖ నటుడు దాదాసాహెబ్ పాలకే అవార్డు గ్రహీత సుమన్ చేతుల మీదుగా ఎరగాని రామస్వామి గౌడ్‌కు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నటుడు సుమన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ, డాక్టర్ శ్రీకృష్ణ, చాముండేశ్వరి, మహర్షి, ఎస్‌పీఎఫ్ కమాండెంట్ డాక్టర్ కేఎల్ఎస్.రావు, ఏసీపీ రామ్‌దాస్, విశ్రాంత న్యాయమూర్తి బూర్గుల మధుసూదన్, టెలివిజన్ నాటులు విస్సం రాజు, సాయి కిరణ్, మధుర వాణి, కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి, జ్యోతిష పండితులు నిత్య నిర్మలదాస్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసమస్యల పరిష్కారమే మహా పాదయాత్ర ధ్యేయం
నవతెలంగాణ-చివ్వెంల

నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే మహా పాదయాత్రధ్యేయమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండలపరిధిలోని 21వ రోజు హాత్ సే హాత్ జోడో మహా పాదయాత్ర వట్టిఖమ్మం పహాడ్ నుండి జగన తండ, మంగలి తండ, వాల్యా తండ మీదుగా కొనసాగింది.ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పాదయాత్రను చేపట్టానన్నారు.పరాయి వాడిని కాదు ఈ ప్రాంతం వాడినని ఈసారి ప్రజలు కరుణిస్తే తనపై ప్రేమను చూపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారాన్ని నిత్యం కృషి చేస్తానన్నారు.నాతో కలిసి వచ్చే వారితోపాటు కలిసిరాని కాంగ్రెస్ నాయకులు సైతం నా సోదరులేనని, 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్న నా వ్యక్తిత్వం ఏందో మీకు తెలుసునని అన్నారు. ఇప్పటికైనా కలిసి రండి పోరాడుదామని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు నియోజకవర్గాన్ని పాలించిన వారిలో ఎక్కువగా ఎమ్మెల్యేలు పరాయి నియోజకవర్గ వ్యక్తులేనని, నేను సూర్యాపేట నియోజవర్గంలో బాలెంల గ్రామంలో పుట్టిన వాడినని అన్నారు. ఆస్తులు అమ్ముకొని ప్రజల సమస్యల కోసం పోరాడుతున్నానని, నేను గెలిస్తే ప్రతి తండాను అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని.. నేను చేసేది మాత్రమే చెబుతా చెప్పిందే చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మెన్ ముదిరెడ్డి రమణారెడ్డి,గోదాల రంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకన్ననాయక్, కౌన్సిలర్లు షఫీఉల్లా, వెలుగు వెంకన్న, నామ ప్రవీణ్,మండల నాయకులు ఎల్క నర్సిరెడ్డి, యూత్‌నాయకులు ఫారూక్,కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.



కోదాడ మండలంలో జోరుగా పేకాట
నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని కూచిపూడి, కాపుగల్లు గ్రామాలలో జోరుగా పేకాట ఆడుతున్నారు. ముఖ్యంగా గ్రామ శివారులలోని మామిడి తోటలు నూతనంగా నిర్మిస్తున్న గదులలో పేకాట స్థావరాలుగా ఏర్పాటు చేసుకుని పేకాట రాయుళ్ల పేకాట ఆడుతున్నారు. గత రెండు రోజులలో 18 మంది పై రూరల్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేశారు. ఆదివారం రూరల్ ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం... పేకాట ఆడుతు న్నారని విశ్వసనీయ సమాచారం మేరకు కాపుగల్లు, కూచిపూడి గ్రామా శివారులలో గత రెండు రోజుల నుండి దాడులు చేయగా, కాపుగల్లు గ్రామంలో10 మందిని, కూచిపూడి గ్రామంలో 8 మందిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారి నుండి కొంతమేర నగదును స్వాధీనం పరుచుకున్నట్లు విలేకరులకు తెలిపారు. వారిలో కొంతమంది వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు ఉన్నట్లు సమాచారం.

బహుమతుల ప్రదానోత్సవం
నవతెలంగాణ-వలిగొండరూరల్

ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రదానోత్సవం ఆదివారం జరిగింది. ఈ టోర్నమెంట్ మొదటి బహుమతిని భువనగిరి రెండవ బహుమతిని నందనం జట్టు గెలుచుకుంది.ఈ సందర్భంగా ఎలిమినేటి జంగారెడ్డి మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజమని, టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేశబోయిన మల్లికార్జున్, అభిరామ్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎన్నికల వాయిదా సరికాదు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-మునగాల

ఎన్నికల అధికారి మద్యం సేవించి వచ్చాడనే సాకుతో కలకోవలో మత్స్య కార్మిక సంఘం ఎన్నికలు వాయిదా వేయటం సరికాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం కలకోవ గ్రామాన్ని సందర్శించి విలేకరులతో మాట్లాడారు. హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు ఎన్నికలు జరపకుండా వుండటం విడ్డూరంగా ఉందన్నారు. అధికారులు కుంటి సాకులు చెబుతూ గత మూడు సార్లుగా ఎన్నికలు వాయిదా వేస్తున్నా రని విమర్శించారు. 42మంది సభ్యులు గల సొసైటీలో ఎన్నికలు జరపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా లేక నిరంకుశ ప్రభుత్వంలో వున్నామాని ప్రశ్నించారు. ప్రతిసారి ఎన్నికలు వాయిదా వేసే దానిలో రాజ కీయ కుట్ర దాగివుందని ఆరోపించారు. గ్రామంలో మెజారిటీ సభ్యులుగా ఉన్న మత్స్యకారులను కొంత మంది చీల్చాలని, సభ్యులను లోబర్చుకోవాలనే ఎత్తులు వేస్తున్నారని చెప్పారు. ఈ ఎ త్తులను సభ్యులు ఐక్యంగా వుండి ఎదిరిస్తున్నారని తెలిపారు. మరోసారి ఎన్నికలు వాయిదా పడకుండా సక్రమంగా నిర్వహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తప్పుడు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎన్నికల అధికారిని తొలగించి ఆయన స్థానంలో మరొకరికిని నియమించాలని కోరారు. ఎన్నికలు సక్రమంగా నిర్వహించని పక్షంలో హైకోర్టు ఆదేశా ల మేరకు సొసైటీ సభ్యులే కొత్త కమిటీని ఎన్నుకునే అవకాశం వుంటుందని గుర్తుచేశారు.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బు ర్రి శ్రీరాములు మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన కొంతమంది అధికారులను లోబర్చుకొని ఆదివారం జరగవల్సిన ఎన్నికను వాయిదా వేయించారని ఆరోపించారు. ఇలాంటి దుర్మార్గమైన ఆలోచనలు ప్రజా స్వామ్యంలో సిగ్గు చేటని విమర్శించారు. మత్స్యకార్మిక సొసైటీలో మొత్తం 42మంది సభ్యులు వుండగా అందులో ఇద్దరు మరణించా రని మరో 36మంది సభ్యులు ఓటు వే సేందుకు తమ వైపు వున్నారని చెప్పారు. ఎన్నికల్లో ఓటమి పాలౌతామనే భ యం తో ప్రతిసారి ఎన్నికలు జరగకుం డా అడ్డుతగులుతున్నారని చెప్పారు. దీనికి తగిన మూల్యం చెల్లించక తప్ప దని హెచ్చరించారు. గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వెంటనే నిష్పక్షపాతంగా ఎన్నిక లు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బుర్రి శ్రీరాములు, జిల్లా కమిటీ స భ్యులు శేఖర్, మండల కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, షేక్ సైదా, జూలకంటి విజయలక్ష్మి, వెంకన్న, దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, వెంక టాద్రి, కృష్ణారెడ్డి నాగయ్య వెంకట కోట మ్మ, శాఖా కార్యదర్శులు కొంపెల్లి లింగ య్య పాతకోట్ల లింగయ్య మండవ వెంకన్న, మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



సుభాష్ చంద్రబోస్ ఆశయాలతో ఏర్పడినదే నేతాజీ పాఠశాల

- రాజ్యసభ సభ్యులు బడుగులు లింగయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

భారత స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు కృషి చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలకు అనుగుణంగా ఏర్పాటు చేసినదే నేతాజీ విద్యామందిర్ పాఠశాలని నేతాజీ విద్యా మందిర్ వ్యవస్థాపకులు, రాజ్యసభ సభ్యులు బడుగులు లింగయ్య యాదవ్ అన్నారు.ఆదివారం స్థానిక సీతామహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగిన పాఠశాలకు సంబంధించిన 1997B98 కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.దేశ సముపార్జనలో అహర్నిశలు కృషి చేసిన నేతాజీ ఆశయాలు నచ్చి, పేద విద్యార్థుల కోసం తాను పాఠశాలను స్థాపించినట్లు చెప్పారు. విద్యార్థులందరూ మంచి ఆశయంతో చదువుకొని ఉన్నతమైన శిఖరాలకు అధిరోహించిన వారిని ఆయన అభినందించారు.పూర్వ విద్యార్థులు వారి శక్తి మేరకు వివిధ రంగాల్లో రాణిస్తూ కుటుంబాన్ని ఉన్నతంగా పెంచి పోషించాలని కోరారు.అనంతరం పూర్వ విద్యార్థులు ఎంపీని శాలువాతో సత్కరించారు. గత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగమణి, నరసింహ రావు, విజయలక్ష్మి, భాను,పూర్వ విద్యార్థులు శనగాని వెంకన్న, ఇండ్ల సురేష్, అనంతుల నాగరాజు, మైలారపు రమేష్,బండి సంపత్,చిరువెల్ల పూర్ణ, పంగరెక్క సంజయ్, నాగలక్ష్మి, జ్యోతి,సునీత తదితరులు పాల్గొన్నారు.





అస్తవ్యస్తంగా డ్రయినేజీ నిర్మాణ పనులు

- ఇండ్లలోకి చేరుతున్న మురికి నీరు
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని నిరసన

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని డ్రైయినేజీ కాలువలో మురికినీటిలో నిలబడి బాధితులు నిరసన వ్యక్తం చేసిన వింత సంఘటన ఆదివారం పట్టణంలోని 17 వ వార్డులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఖమ్మం రోడ్‌లో 17వ వార్డు పరిధిలో డ్రయినేజీ నిర్మాణ పనులు గుత్తేదారులు అస్తవ్యస్తంగా నిర్మించారు. డ్రైయినేజీ నిర్మాణాలు చేపడుతూ అడ్డ బజార్లలో నీరు పోయే మార్గం చేయకుండా నిర్మిస్తున్నారు. దీంతో డ్రైయినేజీ నీరు ఇళ్ళ ముందు నిలిచిపోయి ఇంట్లోకి చేరుతుంది. మురికి నీరు ఇండ్లలోకి రావడంతో డ్రయినేజీ వెంబడి ఉన్న నివాసాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొన్ని రోజులుగా సమస్యను గుత్తేదారు నికి చెప్పినప్పటికీ సమస్య పరిష్కరించకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమస్యను పరిష్కరించకపోవడంతో స్థానికులు సామాజిక కార్యకర్త నాదేళ్ల బాలకృష్ణ ఇంటి ముందు ఉన్న మురికి కాలువలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. గుత్తేదారులుగాని సంబంధిత అధికారులు కానీ వచ్చి సమాధానం చెప్పే వరకు మురికి కాలువ నుండి బయటికి రామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గుత్తేదారు సంఘటన స్థలానికి వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. ఈ విషయం సామాజికమధ్యమాలలో వైరల్‌గా మారింది.

చివరి భూములకు గోదావరి జలాల అందివ్వాలి
నవతెలంగాణ-మోతె

మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో శ్రీరామ్ సాగర్ కాలువ ద్వారా సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులకు, ప్రజాప్రతినిధులకు అన్నదాత గోస పట్టించుకోవడంలేదని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రశ్నించారు.ఆదివారం మండలకేంద్రంలో ఆయన ఎమ్మెల్యేకు బహిరంగలేఖ రాశారు.ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తున్నామని గొప్పలు చెప్పున్నా వాస్తవానికి మండలంలో ఉన్న అనేక గ్రామాల్లో శ్రీరాంసాగర్ కాలువ ద్వారా నీళ్ల రాక పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వేలకోట్ల రూపాయలు వెచ్చించిన కాలువలు ఎడారులను తలపిస్తున్నాయని విచార వ్యక్తం చేశారు.32 ఎల్ కాలువల పక్కన ఉన్న పొలాలు ఎండిపోతున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడని ఆందోళన వ్యక్తం చేశారు.కాలువలు ద్వారా నీళ్ల రాకపోవడంతో మండలవ్యాప్తంగా ఉన్న అనేక గ్రామాల్లో వేలాది ఎకరాల్లో వరి పంట పూర్తిగా ఎండిపోతుందని బాధ వ్యక్తం చేశారు రైతులు ఆరుగాలం పండించిన పంట నీరు అందక చేతి కాడికి వచ్చిన పంట పొలాలు ఎండిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు.వెంటనే మండలంలో ఉన్న అన్ని గ్రామాల రైతులకు ఎస్సారెస్పీ ద్వారా జలాలు అందించి పంట పొలాలు కాపాడాలని లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఆయన వెంట మండల కమిటీ సభ్యులు బూడిద లింగయ్య ఉన్నారు.



టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి
నవతెలంగాణ-పెన్ పహాడ్

గ్రామ స్థాయి నుండి టీడీపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టి మండల అధ్యక్ష, కార్యదర్శులు శెట్టిపల్లి సైదులు, రాయిరాల వంశీ అన్నారు. మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యకర్తలతో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వైఫల్యాలను వారికి వివరించాలన్నారు. గతంలో తెలుగుదేశం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసి పూర్వ వైభవం తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు షేక్ ఆలీ, తెలుగు యువత మండల అధ్యక్షులు ఇంజమూరి శ్రీనివాస్, నాయకులు మలన్న, గొపయ్య, సైదూలు, గోవిందరాజు, రామస్వామీ, శ్రీను, హూసేన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

జయరాంస్వామి జాతరలో సంకినేని ప్రత్యేక పూజలు
నవతెలంగాణ-చివ్వెంల

గిరిజనుల ఆరాధ్య దైవం జయరాం స్వామి , మెరమా యాడిల జాతర సందర్భంగా ఆదివారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు.గిరిజనుల ఆరాధ్య దైవమైన జయరాంస్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పూజలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు మన్మధరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శులు జంపాల వెంకటేశ్వర్లు, బిట్టు నాగరాజు,జిల్లా నాయకులు రామకృష్ణ, మంగ్తా నాయక్, చిట్టి బాబు, రవి, రవి,మస్తాన్, శ్రీకాంత్, అశోక్, వీరాచారి, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి
నవతెలంగాణ-మఠంపల్లి

ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వారి సమస్యలను పరిస్కరించాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ బాలూనాయక్, రాష్ట్ర నాయకులు భూక్య పాండునాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని మట్టపల్లి ఎస్టీ కాలనీలో సంఘ సభ్యత్వం చేర్పించారు. అనంతరం గిరిజనుల సమావేశంలో మాట్లాడారు. ఈకార్యక్రమంలో నాయకులు వినోద్ నాయక్,వాలీభాయి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరోగ్య భద్రతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం
నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట పట్టణంలో ఆదివారంగడ్డమీది శంకర్‌గౌడ్‌కు ప్రభుత్వ విప్,గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన రూ.60 వేల ఆర్థిక సహాయాన్ని(చెక్కును) గొంగిడి నిలయంలో లబ్ధిదారునికి అందజేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబంలో ఆరోగ్య పరమైన సమస్యలు వచ్చినప్పుడు ప్రాణాలు కాపాడుకునే క్రమంలో ఆర్థికంగా చితికిపోయి కోలుకోలేని స్థితిలో ఉన్న కుటుంబాన్ని కొంతైన ఆదుకోవాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని, పేద ప్రజల ఆరోగ్య భద్రతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్, శిఖ శ్రీనివాస్ గౌడ్, గుణగంటి బాబు రావు గౌడ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతారం గ్రామంలో సైక్లతాన్ ర్యాలీ
నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం అనంతారం గ్రామంలో ఆదివారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సైక్లతాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విట్టల్ వెంకటేష్, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ అనం తారం హెల్త్ సూపర్వైజర్ నవీన్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ వసుధ, సురేష్, రమాదేవి, ఆశా కార్యకర్తలు శోభారాణి, లింగ లక్ష్మి, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలి
నవతెలంగాణ- తిరుమలగిరి

మహిళలు అన్ని రంగాలలోనూ ముందుండాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు.ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ప్రారంభించి తెలంగాణ చౌరస్తా వరకు కొనసాగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్నారని, మరింత ముందుకు వెళ్లాలని సూచించారు. ఆరోగ్యం బాగుంటేనే అన్ని మనం భాగుంటామని తెలిపారు. ప్రతీ ఒక్కరు సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని,యోగ, వ్యాయమం,నడక, ధ్యానం లాంటివి చేయాలని చెప్పారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాజకీయంగా, వ్యాపారంలో వైద్యులుగా, ఇంజనీర్లు గా, ప్రభుత్వ ఉద్యోగులుగా, చిరు వ్యాపారాలలో పాటు అన్ని రంగాల్లో ముందుకు దూసుకు పోతున్నారని మరింత వెళ్ళవలసి అవసరం ఉందని ఈ సందర్భంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి,సామాజిక అరోగ్య అధికారి మాలోత్ బిచ్చునాయక్,సూపర్‌వైజర్ రామచంద్ర, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రయ్యగౌడ్, ఐతా శ్రీనివాస్, నాని, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాల 89వ వార్షికోత్సవం
నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని జాజిరిగూడెం ప్రాథమిక పాఠశాల 89వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు.వారం పాఠశాలలో పూర్వ విద్యార్థులు నేటికి 88 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు పూర్వ విద్యార్థులు సహకారంతో కళావేదికను నిర్వహించారు తెలంగాణ సాహితివేత్త అయిన కాలోజీ కళావేదికని నామకరణం చేసి ప్రారంభోత్సవం నిర్వహించారు ఖమ్మం ఆర్టీసీలో ఆర్మీ గా పని చేస్తున్న సాల్మన్ రాజు రచించిన చదువు సరళం చేద్దాం ఇంగ్లీష్ లో ఈజీ చేద్దాం చేద్దాం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు కర్నాటిరంగయ్య సుతారపు కిష్టయ్య గొల్ల బోయిన హక్కులు రెడ్డి మల్లనర్సయ్య, ఎల్లాంల కొమురెల్లి ప్రత్యేక సన్మానోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్థికసహాయం అందజేసిన పూర్వ విద్యార్థులైన దాతలను ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్,నోడల్ అధికారి జిల్లా ప్రసాద్, సర్పంచ్ కుంభంఉషారాణి,వంగూరి లింగమల్లు ప్రధానోపాధ్యాయులు తబిత, సాటిక సుధాకర్,పగిలి సైదులు, ఆర్.సుగుణ, ఇందిర, వెంకటేశ్వర్లు, మంజుల, మధుసూదన్‌రావు, గొల్లబోయిన అంబేద్కర్, వెంకటేశ్వర్లు, దబేటి యాదగిరి పాల్గొన్నారు.

డిజైనర్ స్టూడియో షాపు ప్రారంభం
నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తిరుమలగిరి మున్సిపల్ వాస్తవ్యుడు దళిత బంధు లబ్దిదారుడు వంగల నర్సయ్యకు మంజూరైన దళిత బంధు పథకం ద్వారా మంజూరైన డిజైనర్ స్టూడియో షాప్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారు.ఈ మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనిరాజశేఖర్ హాజరై షాప్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా దళిత బంధు గ్రహీత వంగల నర్సయ్య తుంగతుర్తి శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

8న మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయండి
నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈ నెల 8వ తేదీన మండలకేంద్రంలోని ఇండోర్ స్టేడియం ఆవరణలో జరిగే మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పురపాలక వైస్‌చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్, బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు సీసా మహేశ్వరి ప్రభాకర్ కోరారు.మండలకేంద్రంలో ఆదివారం నిర్వహించిన మహిళా సభ్యుల సమావేశంలో వారు మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముందున్నారన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రిభువనగిరి

4

సోమవారం 06 మార్చి 2023

హెల్త్ క్యాంపు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పురపాలక సంఘం వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ , మహిళా కౌన్సిలర్లు, ఆర్పీలతో మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయం ఆవరణలో మహిళలతో సమావేశం నిర్వహించారు. మహిళా దినోత్సవ రోజు చేపట్టబోయే మొక్కలు నాటే కార్యక్రమం ,సాంస్కృతిక కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు, మహిళలందరూ కలిసికట్టుగా బాధ్యతతో పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య , సీసా మహేశ్వరి, ఆర్పీ ఎ. దేవి ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి పంపిణీకి అంతరాయం

ఆలేరుటౌన్: యాదాద్రి భువనగిరి జిల్లాకు వచ్చే గోదావరి నీరు, హైదరాబాద్ మెట్రో బోర్డుపైపులైన్ల మరమ్మత్తు పనుల నిమిత్తం 4 రోజులు పాటు 08,09,10, 11వ తేదీలలో మిషన్ భగీరథ మంచి నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని కార్యనిర్వాహక ఇంజనీర్ డి.లక్ష్మణ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.హైదరాబాద్ మెట్రో బోర్డు మరమ్మత్తు పనుల నిమిత్తం నీటి సరఫరా నిలిపివేస్తున్నందున ప్రజలు గమనించాలని తెలియజేశారు. ఆలేరు నియోజకవర్గం లోని ఆలేరు, బొమ్మలరామారం, తుర్కపల్లి, రాజాపేట, గుండాల, యాదగిరిగుట్ట మోటకొండూరు, ఆత్మకూరు మండలాలతో పాటు జిల్లాలోని బీబీనగర్, వలిగొండ, భువనగిరి, పోచంపల్లి, రామన్నపేట ఎనిమిది మండలాల పరిధిలోని ఆవాసాలకు నీటి సరఫరాను నిలిపి వేయడం జరుగుతుందని ప్రజలు గమనించాలని, నీటి సరఫరా అంతరాయనికి చింతిస్తున్నామని సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజలను చైతన్యం చేయడం కోసమే 'జన చైతన్య యాత్రలు'

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు

చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ- భువనగిరి



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక, యువజన, విద్యార్థి, కార్మిక, మహిళా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రజల మధ్య ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ ఈనెల 17 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మూడు జన చైతన్య యాత్రలు చేస్తున్నామని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిదేండ్ల కాలంలో ప్రజల మీది నిత్యావసర సరుకుల ధరలు, ముడి చమురుల ధరలు ఇలా అనేక రకాల పద్ధతిలో భారాలు మోపుతూ ప్రజల నడ్డి విరుస్తూ నిరంకుశ పాలన చేస్తున్నారు అని వారు అన్నారు. ప్రజల మధ్య కులాల పేరుతో మతాల పేరుతో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ సెక్యులర్ భారతదేశం మీద మతోన్మాద భావాజాలాన్ని వ్యాప్తి చేయాలనే కుట్ర బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కలిగిన తెలంగాణ రాష్ట్రంలో బిజెపి మతోన్మాద ఆగడాలు సాగనివ్వమని వారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల మీద ఒకవైపు ధరల భారం మరొకవైపు మతోన్మాద బావజాలం ప్రభావం చూపుతుందన్నారు.బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు యువజన విద్యార్థి మహిళ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ ఈనెల 17 నుండి 29 వరకు సాగే జనచైతన్య యాత్రలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో మతోన్మాద బీజేపీ ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. జన చైతన్య యాత్ర ద్వారా జిల్లాలో ఉన్న ప్రజలను సమీకరించి బిజెపి మతోన్మాద విధానాలను ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడం కోసం యాత్ర జయప్రదం చేయడం కోసం ప్రజలను సమీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మంగ నర్సింహులు, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మేక అశోక్ రెడ్డి, మండల కార్యదర్శులు సిర్పంగి స్వామి, దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ, బొల్లు యాదగిరి, జెల్లెల పెంటయ్య, పగిళ్ళ లింగారెడ్డి, బబ్బూరి పోశెట్టి, బొడ్డుపల్లి వెంకటేష్, గుంటోజు శ్రీనివాసచారి, వెంకటనర్సు, గంగాదేవి సైదులు, దోడ యాదిరెడ్డి, గడ్డం వెంకటేష్, వనం ఉపేందర్ పాల్గొన్నారు.

పర్యాటక రంగంలో యాదాద్రి జిల్లా ప్రముఖం

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



పర్యాటక రంగంలో యాదాద్రి జిల్లా ప్రముఖంగా ఉన్నదని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కేంద్ర పర్యాటక శాఖ పర్యాటక రంగంపై జరిగిన వెబినార్ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఆదివారం పాల్గొని మాట్లాడారు.జిల్లాలో పర్యాటక రంగంపై జిల్లా కలెక్టర్ వివరిస్తూ, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం కృష్ణ శిలలతో రూపుదిద్దుకున్న శిల్ప సంపదలతో జరిగిన పునర్నిర్మాణంతో జాతీయంగా అంతర్జాతీయంగా నిత్యం వేలాది మంది భక్తి భావంతో దర్శించుకుంటారని తెలిపారు. కొండ చుట్టూ పచ్చదనంతో, అందమైన పూల మొక్కలతో ఏర్పాటు చేయడం జరిగిందని, పార్కుల ఏర్పాటుతో పచ్చదనం పర్యాటకులను ఆకర్షిస్తుందని తెలిపారు. పోచంపల్లి పర్యాటక రంగంలో ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందిందని, ఇక్కడ తయారు కాబడే ఇక్కత్ చీరలు, డిజైన్లు ప్రపంచ ప్రసిద్ధి పొందాయని, పోచంపల్లి గ్రామం వరల్డ్ టూరిజం విలేజ్ గా గుర్తింపు పొందిందని, హైదరాబాదుకు దగ్గరలో పోచంపల్లి ఉండడం వలన, మూసి పరివాహక ప్రాంతంలో పచ్చటి పొలాలతో నిత్యం చలనచిత్ర, సీరియల్స్ షుటింగ్ లకు, పర్యాటకులను ఆకర్షించే ఆహ్లాదకరమైన వాతావరణం ఉందన్నారు. జలాల్ పూర్ లేక్ వ్యూ పార్కు ఏర్పాటు వలన హైదరాబాద్ నుండి పోచంపల్లి వెళ్లే వారికి మధ్యలో సేద తీరే పర్యాటక ప్రాంతంగా ఉందని, ఇక్కడికి ప్రతి సంవత్సరం డిసెంబర్ నుండి ఫిబ్రవరి వరకు బ్లాక్ హెడ్ కొంగలు వలస వచ్చి పర్యాటకులను ఆకర్షిస్తున్నాయని తెలిపారు. జిల్లాలో నారాయణపూర్, రాయగిరి తదితర ప్రాంతాల లోని పురాతన మెట్ల బావులు సుందరీకరించడం వలన పర్యాటకుల రద్దీ పెరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని భువనగిరి ఖిల్లా విదేశీయులను, పర్యాటకులను ఆకర్షిస్తున్నదని, ఇక్కడ శిక్షణ పొందిన పర్వతారోహకులు గిన్నిస్ బుక్ రికార్డులలో నమోదు కావడం జరిగిందని తెలిపారు. కొలనుపాక దేశంలోనే అతి పెద్ద ప్రాచీన జైన దేవాలయమని, వివిధ దేశాల జైనమతస్తులను ఆకర్షిస్తున్నదని తెలిపారు.

శభాష్ ఎడ్ల మహేందర్‌రెడ్డి



- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

తల్లిదండ్రులు ఎడ్ల సుదర్శన్‌రెడ్డి - జయమ్మ సహకారంతో ఎడ్ల వెంకటరెడ్డి - పార్వతమ్మ గార్ల జ్ఞాపకార్థం సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా నిర్వహించడంతోపాటు 70 లక్షల సొంత నిధులతో వెల్లంకి నూతన గ్రామపంచాయతీ భవనాన్ని సకల వసతులతో అద్భుతంగా నిర్మించి గ్రామానికి అంకితం ఇవ్వడం శభాష్ మహేందర్ రెడ్డి అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.మండలంలోని వెల్లంకి గ్రామంలో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటూ అందరిని కలుపుకొని పోతూ గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. జిల్లాకే ఒక మోడల్ గా వెల్లంకి గ్రామపంచాయతీ భవనం ఉందన్నారు. మహేందర్ రెడ్డి నిర్ణయాలు అయినా గ్రామాన్ని తీసిన అభివృద్ధి అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజల ఆశీర్వాదానికి మించినది ప్రజా నాయకుడికి ఏమీ లేదని ఆయన అన్నారు. మహేందర్ రెడ్డికి భార్యతో పాటు తల్లిదండ్రుల సహకారం కూడా మెండుగా ఉందన్నారు. ప్రజా సేవ చేయడానికి తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించడం వల్లే ఈ అభివృద్ధి సాధ్యమైంది అన్నారు. గ్రామ అభివృద్ధికి నా వంతు సహకారంగా మరికొన్ని నిధులు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామస్తులు గ్రామ సర్పంచ్ మహేందర్ రెడ్డి సహకారంతో ప్రతి ఇంటి ముందు అందమైన మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలబడాలని ఆయన అన్నారు. ప్రముఖ కవి కూరెళ్ళ విఠలాచార్య తన కష్టార్జితాన్ని వెచ్చించి, ఒక అద్భుతమైన లైబ్రరీని గ్రామంలో ఏర్పాటు చేశారని, అందులో రెండు లక్షల పైచిలుకు అరుదైన, విలువైన గ్రంథాలను ఏర్పాటు చేయడం ఈ గ్రామం చేసుకున్న పుణ్యమని ఆయన అన్నారు. విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామంలో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనం జిల్లాకి ఆదర్శంగా ఉందన్నారు మండలంలో గత నాలుగు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో, మంత్రి జగదీశ్ రెడ్డి ప్రోత్సాహంతో అద్భుతమైన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయన్నారు. వెల్లంకి గ్రామ అభివృద్ధికి మరో 50 లక్షల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన మంత్రిని కోరారు. ధర్మ రెడ్డిపల్లి కాల్వను పూర్తిచేసుకుని ప్రతి చెరువు, కుంటను నింపుతానన్నారు. చిట్యాల - భువనగిరి రోడ్డును మరమ్మతులను పూర్తి చేశామని, గుండ్రంపల్లి - వెల్లంకి రోడ్డుకు, సర్నేని గూడెం - వెల్లంకి రోడ్డుకు నిధులు మంజూరయ్యాయన్నారు.ప్రతి గ్రామాన్ని మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దుతానన్నారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలను గెలుచుకుంటామన్నారు. ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వెల్లంకి గ్రామాన్ని పట్టణంలో తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. గ్రామంలో ఐదు వేల మీటర్ల సీసీ రోడ్లు నిర్మించామని, మంత్రి జగదీశ్‌రెడ్డి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో రానున్న సంవత్సరం కాలంలో మరింత అభివృద్ధి చేస్తామనీ, మౌలిక వసతుల కల్పన కోసం రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. గ్రామంలో అన్ని వర్గాలు, పార్టీలు, ప్రజలు పూర్తి సహకారం అందిస్తున్నారని వారందరికీ శతకోటి వందనాలు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కూరేళ్ల విఠలాచార్య ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, ఉప సర్పంచ్ రవ్వ అనసూయ, జడ్పిటిసి పున్న లక్ష్మి, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ సర్పంచులు తాళ్లపల్లి సత్తిరెడ్డి, కూరెళ్ళ నరసింహ చారి, వివిధ గ్రామాల సర్పంచులు అప్పం లక్ష్మీనర్సు, గుత్తా నరసింహారెడ్డి, ధర్నే రాణి, మెట్టు మహేందర్ రెడ్డి, రేఖ యాదయ్య, ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, గూగు పద్మ, సిపిఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకఅశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి, నాయకులు పున్న జగన్మోహన్, అంతటి రమేష్, నీల్ల దయాకర్, అవనిగంటి నగేష్, బర్ల బాబురావు, ఎడ్ల సురేందర్ రెడ్డి, బొక్క పురుషోత్తం రెడ్డి, కాటేపల్లి యాదయ్య, గ్రామీణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు



- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో వసతిగృహాలలో విద్యార్థులకు ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని, మెనూ ప్రకారం మెరుగైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాట్ల గురించి స్థానిక మహిళలతో ఆదివారం చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థినులకు వసతిగృహాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు.మైనారిటీ గురుకుల పాఠశాల,కళాశాలతో పాటుగా షెడ్యూల్ కులాల బాలికల మైనారిటీ పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు,విద్యాబోధనను టీచర్ల సమక్షంలో అయితే చెప్పకపోవచ్చని ప్రత్యేకంగా విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.వసతి గృహంలోని ప్రతి ఒక్క విద్యార్థిని పిలిచి అటెండెన్స్ తీసుకుంటూ భోజన వసతి,ఇతర సౌకర్యాల పట్ల విద్యార్థినిలనే అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం,మంచినీటి వసతి, మరుగుదొడ్ల పరిశుభ్రత గురించి సిబ్బందితో చర్చించామన్నారు.ఈవినింగ్ స్నాక్స్ నాలుగు గంటలకు పెట్టవలసిన ఫలహారం ఆలస్యంగా పెట్టడంతో సిబ్బందిని మందలించడం జరిగిందన్నారు.వంటశాలను పరిశీలించి విద్యార్థులకు సమయానికి మెను ప్రకారం,స్నాక్స్,భోజనం పెట్టాలని ఆదేశించారు.ఎస్సీ వసతిగృహంలో 40 మంది విద్యార్థులకు గాను 22 మంది మాత్రమే హాజరుగా ఉండడంపై మిగతా విద్యార్థుల వివరాలను సేకరించి రిజిస్టర్లలో నమోదుచేశారు.సుమారు రెండుగంటల పాటు ప్రతి విద్యార్థితో మాట్లాడి వారి కుటుంబసభ్యుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్‌చైర్మెన్ వస్పరి శంకరయ్య,తహసీల్దారు రామకృష్ణ, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు సీసా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ పోరాటానికి ఆదరణ చూసి ఓర్వలేకనే అబద్ధపు ఆరోపణలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



బస్టాండ్ పోరాటానికి ప్రజల ఆదరణ చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని అఖిలపక్ష నాయకులు ఆరోపించారు.ఆదివారం మున్సిపల్ కార్యాలయం వద్ద అన్ని రాజకీయ పార్టీల ప్రజాసంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని బస్టాండ్ యధావిధిగా కొనసాగించాలని మేము చేస్తున్న పోరాటం ప్రజా ఆదరణ దినదినా పెరుగుదల చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రకటనలు చేస్తున్నారని బస్టాండ్ ను యధావిధిగా కొనసాగించే వరకు మా పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ రకమైన తప్పుడు ప్రకటన ద్వారా అఖిలపక్షంలో విభేదాలు తీసుకొచ్చి విడదీసి ఉద్యమం నీరు కార్చాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మా ఉద్యమాల పట్ల ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవని ఏ ఒక్కరు కూడా మా వెనుక ఉండి నడిపి యడం లేదని కావాలని దురుద్దేశంతో అసత్యపు ప్రకటనలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మా పార్టీలు వేరైనా, విధానాలు వేరైనా, జెండాలు వేరైనా, సిద్ధాంతాలు వేరైనా యాదగిరి గుట్ట ప్రజల ప్రయోజనాల కొరకు ఏ రాజకీయ లబ్ధి లేకుండా స్వచ్ఛందంగా వేలాది కుటుంబాల ఉపాధి కొరకు బస్టాండ్ కోసం పోరాటం చేస్తున్నామని అఖిలపక్ష నాయకులు ప్రకటించారపట్టణ ప్రజల పట్ల ప్రభుత్వానికి, అధికారంలో ఉన్న నాయకులకు చిత్తశుద్ధి ఉంటే మేము చేస్తున్న డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ద్వంద వైఖరి విధానాలు అవలంబిస్తుంది అధికార పార్టీ అని ఒక వైపు బస్టాండ్ ఇక్కడి నుంచి పోదు అని చెప్తూనే మరోవైపు అక్కడ కట్టినప్పుడు ఎందుకు ఆపలేదని ప్రశ్నించడంలో అంతర్యం ఏమిటో చెప్పాలన్నారు. నిజంగా బస్టాండ్ తరలింపు లేకుంటే ప్రభుత్వం నుంచి గాని, అధికార యంత్రంగా నుంచి గాని లిక్కిరింతపూర్వకమైనటువంటి హామీని ఇప్పియ్యాలని డిమాండ్ చేశారు. పట్టణ బస్టాండ్ యధావిధిగా కొనసాగించే వరకు, ఆటోలను కొండపైకి అనుమతించే వరకు, అవినీతి ఈఓ ను తొలగించి ఐఏఎస్ ఆఫీసర్ నియమించే వరకు, స్థానికులకే దేవాలయంలో ఉద్యోగాలు ఇచ్చేవరకు, భక్తుల కోసం హై స్కూల్ స్థలంలో వెయ్యి గదుల నిర్మాణం చేసే వరకు, పట్టణంలో ఏర్పాటు చేసినటువంటి బ్రిడ్జిని తొలగించే వరకు మా పోరాటం కొనసాగుతుందని అన్నారు. వీలుంటే సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని లేకుండా ఈ అబద్ధపు ప్రకటనలు చేస్తే బాగుండదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు బబ్బురి శ్రీధర్, కళ్లెం కృష్ణ, కాటబత్తిని ఆంజనేయులు, రచ్చ శ్రీనివాస్, బట్టు సతీష్ రాజ్, పేర బోయిన పెంటయ్య బండి అనిల్, మిరియాల కృష్ణ, పేరబోయిన మహేందర్, బొజ్జ సాంబేష్ గుండు నరసింహ, ఈశ్వర్ రెడ్డి, మొగులయ్య, మనసుర్ పాషా, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

అసౌకర్యాల నడుమ ఆలేరు బస్టాండ్

- తగ్గిన బస్సుల రాకపోకలు
- ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు
- బస్టాండ్‌లో తాగునీటి కటకట

నవతెలంగాణ-ఆలేరుటౌన్



అసౌకర్యాలకు నిలయంగా ఆలేరు బస్టాండ్ తయారైంది.దానికి తోడు ఆలేరు పట్టణం నుండి గతంలో ఇతర ప్రాంతాలకు బస్ సర్వీసులు ప్రయాణికులకు అనుసంధానం గా ఉండేవి, నడిచేవి, ప్రయాణికులతో నిత్యం ఆలేర్ బస్టాండ్ కళకళలాడుతుండేది. ప్రస్తుతం పూర్తిగా పరిస్థితి మారింది. ఒకవైపు మండుతున్న ఎండలు, ఆలేరు బస్టాండ్ లో ప్రయాణికులకు తాగునీటి కటకట ఏర్పడింది. నిత్యం వచ్చి పోయే ప్రయాణికులకు వాటర్ బాటిల్ కొంటే గాని గొంతు తడవని పరిస్థితి నెలకొంది. పేరుకు పాత తాలూకా, ఆలేరు నియోజకవర్గ కేంద్రం హైదరాబాద్ ,వరంగల్ ప్రధాన నగరాల మధ్య ఆలేరు బస్ స్టేషన్ అన్ని అంగులతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా నందమూరి తారకరామారావు ప్రభుత్వంలో రవాణా శాఖ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, విద్యుత్, పర్యాటక శాఖ మంత్రి 1984 సంవత్సరంలో మోత్కుపల్లి నరసింహులు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ఆలేరు పట్టణంలోనే బస్ డిపో ఏర్పాటు చేయాల్సి ఉండగ , రాజకీయ, ఇతర కారణాలతో యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో డిపో ఏర్పాటు చేశారు. ఎంతో చరిత్ర గల ఆలేర్ బస్టాండ్ వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి ప్రయాణికులు ఆలేరు వచ్చే టిఫిన్ చేసేవారు. హైదరాబాద్ నుండి వరంగల్ వైపు వెళ్లేవారు ఆలేరు బస్టాండ్ లోనే టిఫిన్ చేసేవారు.

ఇతరాన్ని సౌకర్యాలు ప్రయాణికులు ఉండేవి. ఆలేరు పట్టణం నుండి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తిరుగుతుండేవి, ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేది, ఇప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి అధిక శాతం బస్సులు నాన్ స్టాప్ పేరుతో బైపాస్ రోడ్డు గుండా ప్రయాణిస్తున్నాయి. ఆ బస్సులు దాబాల వద్ద మాత్రమే ప్రస్తుతం ఆగుతున్నాయి. మారిన పరిస్థితుల కారణంగా ప్రయాణికులతో రద్దీగా ఉండి ఆలేరు బస్టాండ్ పరిస్థితి పూర్తిగా మారిపోయింది.బస్టాండ్ లో ఎలాంటి సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పుడు ప్రయాణికుల రద్దీతో ఉండే స్వాగతు హెూటల్ సైతం మూసి వేయబడింది. దుకాణ సముదాయాల నుండి ఆర్టీసీకి ఆదాయం సరిగా రాకపోవడంతో పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. పాలేరు పట్టణం నుండి మండలంలోని ఇతర గ్రామాలకు, మోత్కూర్ నైట్ హార్ట్ బస్సు యధావిధిగా నడిపించాలని గుండాల మోత్కూరు ఆలేరు మండలాలకు చెందిన ప్రయాణికులు కోరుతున్నారు. నిత్యం విద్యార్థులు ప్రయాణికులు రోజువారీగా ప్రయాణిస్తుంటారు. యాదగిరిగుట్ట నుండి ఆలేరు మీదుగా మోత్కూరు వెళ్లే నైట్ హార్ట్ బస్సు, ఆలేరు మండలంలోని మదనపల్లి , కొల్లూరు , శారాజీపేట,తూర్పు గూడెం, గొలనుకొండ , అమ్మనబోలు గ్రామాలను టచ్ చేస్తూ గుండాల మండలం అనంతారం, సుద్దాల, బ్రాహ్మణపల్లి, రామారం గుండాల మీదుగా మోత్కూర్ కు చేరుకునేది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం నుండి బచ్చన్నపేట, చేర్యాల మండలాల గ్రామాలను కలుపుకుంటూ కొమరవెల్లి మల్లన్న పుణ్యక్షేత్రానికి నైట్ ఆల్ట్ బస్సు నడిచేది, బస్సును యధావిధిగా నడిపించాలని ప్రయాణికులు కోరుతున్నారు. నిత్యం కళాశాల , పాఠశాలలకు చెందిన విద్యార్థులకి సౌకర్యవంతంగా ఉండేది.ఆర్‌టిసి అధికారులు మొక్కుబడిగా వచ్చి పోతుంటారు. వెంటనే ఆలేరు ఆర్టీసీ బస్టాండ్లో త్రాగునీటి సౌకర్యంతో పాటు ఇతర అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బస్టాండ్‌లో మంచినీటి సౌకర్యం కల్పించాలి

ఎలుగల కృష్ణ-స్థానికులు

ఆలేరు ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల సౌకర్యం మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేయాలి. వేసవి కాలం ప్రారంభం కావడంతో మంచినీళ్ల దొరకక ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. నీటి శుద్ధి ప్లాంటును ఏర్పాటు చేసి నిరంతరం మంచినీటిని ప్రయాణికులకు అందించాలి.

బస్టాండ్ లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి. ప్రైవేట్ వాహనాలకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలి.

బస్టాండ్‌పై ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం తగదు

ఎండి బాబా- మైనార్టీ పట్టణ అధ్యక్షుడు

ఆలేరు బస్టాండ్ పై ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వైఖర్ని విడనాడాలి.అన్ని రకాల దుకాణాలకు అనుమతులు ఇవ్వాలి. అన్ని రకాల దుకాణాల

ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలి.ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించాలి. వృద్ధులకి ,గర్భిణీలకి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

యాదగిరిగుట్ట డిపో మేనేజర్- బందరపు శ్రీనివాస్

ఆలేరు బస్టాండ్ లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం. స్థానిక పురపాలక సంఘం వారిచే బస్టాండ్ ఆవరణలో తాగునీటి సౌకర్యం ఏర్పాటు కొరకు పురపాలక కమిషనర్ మారుతీ ప్రసాద్ తో మాట్లాడడం జరిగింది. సమస్యలు ఏమైనా ఉన్నప్పటికీ ప్రజలు తమ దృష్టికి స్థానిక ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరుతున్నా.

పేద ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యం



- ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నిరుపేద ప్రజల ఆరోగ్య భద్రత రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్, టెస్కాబ్ రాష్ట్ర వైస్‌చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నివాసం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన రూ.60 వేల ఆర్థిక సహాయాన్ని(చెక్కును) లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబల లో ఆరోగ్య పరమైన సమస్యలు వచ్చినప్పుడు ప్రాణాలు కాపాడుకునే క్రమంలో గతంలో అప్పులు చేసి ఆర్థికంగా ఒడిదుడుకులు ఎదుర్కొనే వారన్నారు. కోలుకోలేని స్థితిలో ఉన్న కుటుంబాలకి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరమన్నారు. కొంతైన ఆదుకోవాలనే గొప్ప సంకల్పంతో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. పేద ప్రజల ఆరోగ్య భద్రతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్ల కాపరుల సంఘం డైరెక్టర్ జల్లి నరసింహులు, కర్రె వెంకటయ్య , దయ్యాల సంపత్, గడ్డమీద శంకర్ గౌడ్, పాండవుల భాస్కర్ గౌడ్ , శిఖ శ్రీనివాస్ గౌడ్ , గుణగంటి బాబు రావు గౌడ్ , శ్రీకాంత్ గౌడ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కేసారం గ్రామంలో రూ.1.35కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం కేసారం గ్రామంలో ఒక కోటి 35 రూపాయల అభివృద్ధి పనులకు భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఎస్ డి ఎఫ్ 25 లక్షలు నిధులు, హెచ్ఎండిఏ 34 లక్షలు, ఈజీఎస్ 24 లక్షలు రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, వైకుంఠధామం, నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఎండోమెంట్ ద్వారా 50 లక్షల రూపాయలతో శివాలయం, రామాలయం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. శివాలయం రామాలయం గుడి నిర్మాణం కోసం విరాళాలు ఇచ్చిన పులిపాటి శేఖర్ , దాతలు అందరిని సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జడ్పిటిసి సుబ్బూర్ బీరు మల్లయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య గ్రామ సర్పంచ్ పోతుల కృష్ణ యాదవ్, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జనగాం పాండు, ఓం ప్రకాష్ గౌడ్, నాయకులు బలూగురి మధుసూదన్ రెడ్డి, జక్క రాఘవేందర్ రెడ్డి, అబ్బ గాని వెంకట్ గౌడ్, రేగు వెంకటేష్, అంకర్ల మురళీకృష్ణ, కాటిక జంగయ్య , కేశవపట్నం రమేష్, ఆతికం లక్ష్మీనారాయణ, రై స స మండల కన్వీనర్ కంచి మల్లయ్య ఉప సర్పంచ్ కమ్మగాని భాస్కర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ గౌడ్, జిల్లా నాయకులు గౌరారం నరేష్, వాబల్ దాస్ లక్ష్మణ్, బుషబోయిన పోశయ్య, పోతుల వెంకటేష్, వావల్ దాస్ సత్యనారాయణ, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు."ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం."

నవ తెలంగాణ : అడ్డగూడూరు: విద్యార్థిని విద్యార్థులు సమాజంలో మంచి ప్రవర్తనతో ఎదిగినప్పుడే గురువులు ఆనందిస్తారని గురువులు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1990-91బ్యాచ్ పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆనాటి గురువులను సన్మానించారు 32 సంవత్సరాల తర్వాత అందరూ కలుసుకున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గురువులు సంగెం నర్సింహారెడ్డి, సుందర్ దీక్షిత్, జి జగన్నాధచారి ,పి కనకయ్య, వి జనార్ధనాచారి ,ఎస్ గురుమూర్తి ,వి రాంరెడ్డి, కె యాదగిరి, బి రాంరెడ్డి,స్వీపర్ ఎస్ బుచ్చమ్మ ,90-91 విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ ర్యాలీ

అడ్డగూడూరు: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా ప్రభుత్వం ఆసుపత్రిలో సహజప్రసవాలు ,మహిళలలో రక్తహీనత గురించి వివరించారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, పీఏసీఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు, డాక్టర్ ప్రవీణ్‌కుమార్,ఎంపీటీసీ పెండెల భారతమ్మ, బీఆర్ఎస్ నాయకులు శ్రీరాముల అయోధ్య, మండలకోఆప్షన్‌సభ్యులుమాదాసుఅంతోని, వైద్యబృందం తదితరులు పాల్గొన్నారు.